APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 08-02-2025 | సంపుటి : 15 | సంచిక : 202 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేష



### విలేకరులు కావలెను!

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిజాలను నిర్భయంగా చెబుతున్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 770940 09973 నంబర్‌లో సంప్రదించగలరు.

- నీలగిరివార్త న్యూస్ నెట్‌వర్క్



విగ్రహ ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే వివేక్

2లో

# ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు పస్తులు

- నాణ్యమైన భోజనం పెట్టలేని స్థితిలో కాంగ్రెస్ సర్కార్
- ఒక్కపూట ఫొటోలకు ఫోజులివ్వడం కాదు...
- నిత్యం మధ్యాహ్న భోజనంపై దృష్టిపెట్టు..
- ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై కేటీఆర్ ఫైర్



**హైదరాబాద్- నీలగిరివార్త :**
ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించడం లేదని, పిల్లలను పస్తులు ఉంచుతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకంగా ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలోనే విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారంటే, ఇక మంత్రుల నియోజకవర్గాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదని ధ్వజమెత్తారు. ఢిల్లీకి మూటలు పంపడంపై ఉన్న శ్రద్ధ చిన్నపిల్లలకు భోజనం అందించడంలో సీఎంకు లేదంటూ విమర్శించారు. ఇదేనా ప్రజాపాలన అంటూ ఎక్స్ వేదికగా కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాగా, మహబూబ్‌నగర్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం నాచారం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం అందించడం లేదంటూ పలు వార్తపత్రికలు ప్రచురించాయి. ఉపాధ్యాయులు,

మిగతా 2వ పేజీలో...

## నమ్మి ఓటేస్తే నట్టేట ముంచిన రేవంత్

- దేశానికి వెన్నెముకలాంటి రైతుకే భరోసా కరువు
- పార్టీ ఫిరాయింపులపై సుప్రీం మొట్టికాయలు
- తెలంగాణలో ఉప ఎన్నికలు ఖాయం
- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్

నమ్మినందుకు ప్రజలను, రైతులను ప్రభుత్వం నట్టేట ముంచిందని, ఇప్పటి వరకు 420 మంది రైతన్నలు బలవన్మరణం చేసుకున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

2లో

# కులానికొక్కటి!

## కాంగ్రెస్ పార్టీలో పదవుల పంపకాలు

- నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం
- పదిమందికిపైనే ప్రధాన కార్యదర్శి పోస్టులు
- మంత్రివర్గ విస్తరణకు మోక్షం లేనట్లేనా..?
- అంతా అధిష్టానమే చూసుకుంటుందన్న సీఎం
- నిరాశ నిట్టూర్పులో పార్టీ సీనియర్ నాయకులు
- రహస్య మీటింగులపై కేసీ వేణుగోపాల్ సీరియస్
- ఢిల్లీలో పార్టీ ముఖ్యులతో అధిష్టానం చర్చలు



**న్యూఢిల్లీ - నీలగిరివార్త :**
పీసీసీ కార్యవర్గ విస్తరణపై ఢిల్లీలో ముమ్మర కసరత్తు జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఈ సారి నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లను నియమించనున్నారు. సామాజిక సమీకరణాలను బేరీజు వేసుకొని ఈ నియామకాలు పూర్తి చేసేందుకు సన్నద్ధమవుతున్నట్టు సమాచారం. పీసీసీ చీఫ్‌గా బీసీ వర్గానికి చెందిన మహేశ్ కుమార్ గౌడ్ కొనసాగుతున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ఎస్సీ, ఎస్టీ, ఓసీ, మైనార్టీ వర్గాలకు కేటాయించనున్నారు. ఆయా వర్గాలకు చెందిన నలుగురు నేతలను వర్కింగ్ ప్రెసిడెంట్లుగా నియమిస్తారని సమాచారం అందుతోంది. ఉపాధ్యక్షులపైనా చర్చ జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఇటీవల బీసీ కులగణన లెక్కలను ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పీసీసీ కార్యవర్గంలో బీసీలకు 50 నుంచి 60 శాతం పదవులు కేటాయించనున్నట్టు ప్రకటించారు. దీంతో సారి బీసీలకు పీసీసీలో ఎక్కువగా పదవులు వచ్చే అవకాశం ఉందని సమాచారం. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టులకు పలువురు రేసులో ఉన్నారు. ఎస్సీ సామాజిక వర్గం కోటాలో మాదిగ కులానికి అద్లూరి

మిగతా 2వ పేజీలో...

## మంత్రివర్గ విస్తరణ అంతా అధిష్ఠానం అభీష్టమే

- పార్టీ ఎప్పుడు ఏది చేయాలో అధిష్టానం నిర్ణయిస్తుంది
- ఇక్కడ తన ప్రమేయం ఏదీ ఉండదన్న సిఎం రేవంత్

రాష్ట్రంలో మంత్రి వర్గ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. మంత్రి వర్గ విస్తరణ ఎప్పుడు ఉండాలి.. కొత్త మంత్రులుగా ఎవరు ప్రమాణం చేస్తారు అనేది హైకమాండ్ డిసైడ్ చేస్తుందని.. ఇందులో నా జోక్యం ఏమీ లేదని స్పష్టం చేశారాయన. ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మీడియా చిట్ చాట్ లో ఈ వ్యాఖ్యలు చేశారు. మంత్రివర్గంలోకి ఎవరిని తీసుకోవాలనే విషయంలోనూ స్పందించారు. నేను ఎవర్నీ సిఫార్సు చేయలేదని వెల్లడించారు. పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయటమే లక్ష్యంగా పని చేస్తున్నానని.. పార్టీలో జరిగే ప్రతి విషయం అధిష్టానానికి తెలుసు అన్నారు. ఇప్పటి వరకు రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ కోరలేదని వివరణ ఇచ్చారు. రాహుల్ గాంధీతో

మిగతా 2వ పేజీలో...



## లగచర్లలో మళ్లీ ఉద్రిక్తత!

- పోలీసులు,రైతుల మధ్య తోపులాట
- ఇండస్ట్రియల్ కారిడార్‌కు అధికారులు భూసర్వే!
- పోలీసులపై తిరుగుబావుటా ఎగురవేసిన రైతులు

2లో

## ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట

- ఆందోళన కలిగిస్తున్న వరుస ఫుడ్‌పాయిజన్ కేసులు
- మాజీ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్- నీలగిరివార్త :**
గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు బాధాకరమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా దామరవంచ గిరిజన గురుకులంలో ఫుడ్ పాయిజన్

మిగతా 2వ పేజీలో...

## ఎమ్మెల్యేలను కంట్రోల్ చేయలేరా?

- ప్రభుత్వం, పార్టీని ఎలా నడుపుతరు?
- తెలంగాణ కాంగ్రెస్ నేతలపై ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీవేణుగోపాల్ ఫైర్!
- అంతర్గత విభేదాలను ఇకపై రచ్చకెక్కించొద్దని విజ్ఞప్తి చేసిన కేసీ
- మనలో మనం కొట్టుకుంటే నిండా మునుగుతాం: సీఎం రేవంత్ రెడ్డి
- ప్రతిఒక్కరూ పార్టీ లైన్‌లోనే ఉండాలి అతిక్రమిస్తే చర్యలు : దీపాదాస్ మున్షి

2లో





## మోదీ విదేశీ టూర్!

- ఫ్రాన్స్, అమెరికాలో పర్యటన
- 10 నుంచి 13వ తేదీవరకు
- పీఎం టూర్ షెడ్యూల్ ఖరారు

2లో



## మరికొందరు వెలివేత!

- వెనక్కి పంపించే జాబితాలో మరో 487మంది
- విదేశాంగశాఖకు అమెరికా సమాచారం

2లో



## 10న ఆర్టీసీ కార్మికులతో చర్చలు

- ఆహ్వానించిన కార్మిక శాఖ
- 9వ తేదీన సమ్మెకు నోటీసు
- చర్చలకు వెళ్తారా? సమ్మెకు దిగుతారా?

2లో

# చంద్రబాబు.. ఆరో స్థానం!

- ఏపీలో మంత్రులకు ర్యాంకులు
- డిప్యూటీ సీఎం పవన్ పదో స్థానం
- మొదటి స్థానంలో ఎన్ఎండీ ఫరూఖ్
- చివరి స్థానంలో వాసంశెట్టి శుభాష్
- ఫైళ్ల క్లియరెన్స్ ప్రాతిపదికన నిర్ణయం



**అమరావతి - నీలగిరివార్త :**
రాష్ట్ర మంత్రులను పనితీరును ఉద్దేశిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. వేగవంతమైన పనితీరుతో సత్వర ఫలితాలు సాధిద్దామంటూ మంత్రులకు సూచించారు ముఖ్యమంత్రి. ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రజలు అపారమైన నమ్మకంతో 2024 ఎన్నికల్లో 93 స్ట్రైక్ రేట్‌తో చారిత్రాత్మక తీర్పును ఇచ్చి గెలిపించారని తెలిపారు. వారి ఆశల్ని, ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు తొలిరోజు, తొలిగంట నుంచి ప్రయత్నం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు యశక్తులా కష్టపడుతున్నామన్నారు. పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్, అన్న క్యాంటీన్లు వంటి పథకాలతో సంక్షేమం అమలు చేస్తూనే... మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల సాధనతో అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నామన్నారు. ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని సుపరిపాలనతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసామని.. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. అయితే ఈ లక్ష్యాలను వేగంగా చేరుకోవాలంటే ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచించారు. "టీమ్ వర్క్‌గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమని నేను విశ్వసిస్తాను. అసాధారణ, వేగవంతమైన పనితీరు చూపితే తప్ప... విధ్వంస రాష్ట్రంలో పునర్నిర్మాణ

మిగతా 2వ పేజీలో...

## నీతి ఆయోగ్‌తో చంద్రబాబు భేటీ

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్ బేరి నేతృత్వంలోని బృందం సమావేశమైంది. భేటీ కోసం శుక్రవారం ఉదయం సచివాలయానికి చేరుకుంది నీతి ఆయోగ్ బృందం. ఈ సందర్భంగా సుమన్ బేరీ నేతృత్వంలోని నీతి ఆయోగ్ ప్రతినిధి బృందానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావులతో నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ భేటీ అవనున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వికసిత్ ఏపీ - 2047 విజన్ డాక్యుమెంట్‌పై చర్చించనున్నారు. ఏపీలో అమలు చేస్తోన్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై భేటీలో చంద్రబాబు, పయ్యావుల చర్చించనున్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు

మిగతా 2వ పేజీలో...

# ఓటర్లలో జాబితాలో అన్నీ అవకతవకలే

- ఓటు కోసం చేసుకున్న వారికంటే జాబితాలో ఎక్కువ
- కాంగ్రెస్ పార్లమెంటరీ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
ఓటర్ల జాబితాలో ఎన్నో అవకతవకలు చోటుచేసుకున్నాయని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఓటు కోసం నమోదుచేసుకున్న వారిసంఖ్య కంటే ఎక్కువమందిని ఎన్నికల సంఘం చూపిస్తోందన్నారు. మహారాష్ట్రలో ఇటీవల జరిగిన ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాపై తాము అధ్యయనం చేశామని, ఎన్నో అవకతవకలు బయటపడ్డాయన్నారు. ఎన్సీపీ(శరద్ పవార్), శివసేన(ఉద్ధవ్) పార్టీ నేతలతో కలిసి రాహుల్ గాంధీ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. నమోదు చేసుకున్న ఓటర్లతో పోలిస్తే ఎన్నికల సంఘం ప్రకటించిన జాబితా ఎక్కువుగా ఉందన్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై తాము ఎన్నికల సంఘానికి ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా

మిగతా 2వ పేజీలో...

# రాజధాని రారాజులెవరో?

- నేడే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు
- పక్కాగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- ఆప్ నేత కేజ్రీవాల్ ఆరోపణలపై రంగంలోకి ఎసిబి
- ఎసిబి రాకను అడ్డుకున్న ఆప్ నేతలు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
దేశ రాజధానిలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ముందు నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఆప్ ఎమ్మెల్యే అభ్యర్థులకు భాజపా ఎరవేస్తోందని కేజ్రీవాల్ చేసిన ఆరోపణలపై విచారణ చేపట్టాలని లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశించారు. దీంతో తక్షణమే రంగంలోకి దిగిన ఏసీబీ బృందం ఆప్ అధినేతకు లీగల్ నోటీసు పంపించింది. ఈ ఆరోపణలకు సంబంధించి ఆధారాలు చూపాలని అందులో పేర్కొంది. ఎన్నికల ఫలితాలకు ముందు రోజే ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. ఈ నెల 5న ఢిల్లీ ఎన్నికలు జరగగా 8న శనివారం ఓట్ల లెక్కింపు జరుగనుంది. ఇందుకు ఇసి విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. 70 స్థానాలు ఉన్న అసెంబ్లీలో బిజెపి, ఆప్ మధ్య పోటాపోటీ జరిగింది. ఎగ్జిట్ పోల్ సర్వేలన్నీ బిజెపికి అనుకూలంగా ఉన్నాయని వెల్లడించాయి ఈ క్రమంలో పార్టీ మారేందుకు 16 మంది ఆప్ అభ్యర్థులకు భాజపా లంచాలు ఇవ్వజూపిందంటూ కేజ్రీవాల్ ఎక్స్‌లో చేసిన పోస్టును ప్రస్తావిస్తూ.. ఆ ట్వీట్ చేసింది మీరేనా? అని నిర్ధరించాలని ఏసీబీ పేర్కొంది. ఆ ఆరోపణలకు

మిగతా 2వ పేజీలో...



# రుణగ్రస్తులకు ఊరట!

- రెపోరేటు తగ్గించిన ఆర్బీఐ
- చాలాకాలం తరవాత సంచలన నిర్ణయం
- స్వల్పంగా తగ్గనున్న వడ్డీ రేట్లు
- గ్రహరుణ గ్రస్థులకు కాస్త ఉపశమనం




**ముంబై, నీలగిరివార్త :**
విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ ఎట్టకేలకు సవరించింది. రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. దీంతో రెపో రేటు 6.50 శాతం నుంచి 6.25 శాతానికి దిగొచ్చింది. వడ్డీ రేట్లను సవరించడం రెండేళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. మే 2023 తర్వాత నుంచి కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ యథాతథంగా ఉంచుతూ వస్తోంది. దాదాపు ఐదేళ్ల తర్వాత రెపో రేటును తగ్గించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. చివరగా కొవిడ్ పరిణామాలతో 2020 మే నెలలో రెపో రేటును 40 బేసిస్ పాయింట్ల మేర ఆర్‌బీఐ తగ్గించింది. ఆ తర్వాత రష్యా- ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో వడ్డీ రేట్లను పెంచే ప్రక్రియను ప్రారంభించింది. అనంతరం 2023 మే నెల నుంచి కీలక రేట్లను స్థిరంగా ఉంచుతూ వచ్చిన కేంద్ర బ్యాంకు.. తాజాగా 25 బేసిస్ పాయింట్లను తగ్గించింది. ఈ తగ్గింపుతో గృహ, వాహన రుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశం ఉంది. ఆర్‌బీఐ గవర్నర్‌గా

మిగతా 2వ పేజీలో...



## విగ్రహ ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే వివేక్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**
మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి శుక్రవారం నియోజకవర్గంలోని మందమర్రి, చెన్నూర్ మండలాల్లో జరిగిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మందమర్రి మండలంలోని దుబ్బపల్లి గ్రామంలోని హనుమంతుడి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ సత్యనారాయణ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

**మెరుగైన వైద్యం అందించాలి: ఎమ్మెల్యే వివేక్**



కలుషిత నీరు తాగడం వల్ల అనారోగ్యంతో చెన్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పరామర్శిం చారు. రోగులతో నేరుగా మాట్లాడుతూ సమస్యలను తెలుసుకున్నారు. డయేరియా వ్యాప్తి నేపథ్యంలో అవసరమైతే మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు వివేక్. అనంతరం అధికారులతో మాట్లాడుతూ మున్సిపాలిటీలో తాగు నీరు సమస్యను పరిష్కరించాలని పట్టణానికి సంబంధించిన త్రాగునీటి పైప్ లైన్ ప్రణాళికను పరిశీలించాలని అవసరమైన మరమ్మతులు చేయాలని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తెలిపారు. బట్టి గూడెం జెండా వాడలో మిషన్ భగీరథ ద్వారా నీళ్లు అందిస్తున్నాం అని బోనాల జాతరతో నీళ్లు కలుషితం కావడంతో సమస్య నెలకొందని ప్రాథమిక సమాచారం ఆధారంగా తెలుస్తుందని అన్నారు. వాంతులు విరేచనాలతో ప్రజలు బాధ పడుతున్నారని మెరుగైన వైద్యం అందిస్తూ మరోవైపు సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు నిమగ్నమయ్యారని అన్నారు. స్థానిక బతుకమ్మ వాగు నుండి కాకుండా గోదావరి నీళ్లు అందించడం, అమృత్ పథకంతో నీళ్లు అందించేలా చర్యలు తీసుకుంటాం అని అవసరమైన నిధులను విడుదల చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.



## మానని గాయం చేకుర్తి సత్యనారాయణ రెడ్డి : ఎమ్మెల్యే వివేక్..

**నీలగిరి వార్త ప్రతినిధి ఉమ్మడి ఆదిలాబాద్ :**
రాజకీయ బాధితుడు చేకుర్తి సత్యనారాయణ రెడ్డి అని చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు డాక్టర్ వివేక్ వెంకటస్వామి అన్నారు. మంచిర్యాల జిల్లా సీనియర్ కాంగ్రెస్ నేత చేకుర్తి సత్యనారాయణ రెడ్డిని శుక్రవారం ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పరామర్శించారు. పెట్రోల్ దాడిలో గడిచిన ఆరేళ్లుగా శరీరం నిండా కాలిన గాయాలతో నిత్యం సర్జరీలతో చికిత్సలు పొందుతున్న కాంగ్రెస్ నేత చేకుర్తి సత్యనారాయణ రెడ్డి ఇటీవల హైదరాబాద్ లోని ఆసుపత్రిలో మరో సర్జరీ చేపించుకు న్నారు. విదేశాల నుండి ప్రతి సంవత్సరం ఒకసారి హైదరాబాద్ కు వచ్చే ప్రముఖ వైద్యుల బృందం మనని గాయాలకు గురైన సత్యనారా యణకు సర్జరీ చేశారు. సర్జరీ అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న సత్యనారాయణను శుక్రవారం ఎమ్మెల్యే వివేక్ పరామర్శించి అండగా ఉన్నానని అధైర్యపడవద్దని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం సామాన్య నాయకుడు చేకుర్తి సత్యనారాయణ రెడ్డి రాజకీయ శక్తిగా చేసిన పోరాటం మరువలేనిది అని అన్నారు. 2018 ఎన్నికల ప్రచార సమయంలో ఇందారం కేంద్రంలో జరిగిన షెట్రోల్ దాడిని గుర్తు చేసుకొని బాధపడ్డారు. నాటి ఘటనలో తీవ్రంగా గాయపడ్డా సత్యనారాయణ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో సత్యనారాయణ రెడ్డి తల్లి రమ అమ్మను కోల్పోవడం బాధాకరం అని అది తీరని వేదన అని అన్నారు. ఎమ్మెల్యే వివేక్ వెంట జిల్లా నాయకులు బండి సదానందం యాదవ్ తదితరులు ఉన్నారు.

## మరికొందరు వెలివేత!

- వెనక్కి పంపించే జాబితాలో మరో 487మంది
- విదేశాంగశాఖకు అమెరికా సమాచారం

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
అక్రమ వలసదారులను తరలింపు ప్రక్రియను జోరుగా కొనసాగిస్తున్న అమెరికా ఇప్పటికే 104 మంది భారతీయులను వెనక్కి పంపించింది. ఈ క్రమంలో అమెరికా బహిష్కరణ తుది జాబితాలో 487 మంది భారతీయులు ఉన్నట్లు భారత విదేశాంగశాఖ వెల్లడించింది. ఈ విషయాన్ని అమెరికా ప్రభుత్వం భారత్‌కు తెలియజేసినట్లు పేర్కొంది. వలసదారులను సంకెళ్లు వేసి తరలిస్తున్నారని వస్తోన్న ఆరోపణలపై స్పందిస్తూ.. వీటికి సంబంధించి అమెరికా వద్ద తమ ఆందోళన తెలియజేశామని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా అమెరికాతో సంప్రదింపులు జరుపుతామన్నారు. అక్రమంగా అమెరికా వెళ్లినట్లు గుర్తించిన భారతీయులను సురక్షితంగా తీసుకువస్తామన్నారు. సైనిక విమానాల్లో తరలిస్తోన్న ప్రక్రియపై మిస్రీ స్పందిస్తూ.. తాజా బహిష్కరణ ప్రక్రియ మునుపటి విమానాలతో పోలిస్తే భిన్నంగా ఉందన్నారు. అయినప్పటికీ.. ఇది జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని అమెరికా ప్రభుత్వ విధానంలోనే పేర్కొన్న ఈ సందర్భంగా విషయాన్ని గుర్తుచేశారు. అక్రమ వలసదారులను తిరిగి స్వదేశాలకు పంపించే ప్రక్రియ కొత్తదేమీ కాదని భారత ప్రభుత్వం ఇప్పటికే వెల్లడించింది. గడిచిన 15 ఏళ్లలో 15,756 మంది భారతీయులను వెనక్కి పంపించినట్లు విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్ తెలిపారు. 2009లో ఈ సంఖ్య 734గా ఉండగా.. 2019లో గరిష్ఠంగా 2042 మందిని తిరిగి పంపించిందన్నారు.

## ఓటర్లలో జాబితాలో అన్నీ అవకతవకలే

*మొదటిపేజీ తరువాయి..*

ఎలాంటి ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా ఎన్నికల సంఘం స్పందించి మహారాష్ట్రలో ఓటర్ల జాబితాలో అక్రమాలపై పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికలు జరిగిన తర్వాత భారీ సంఖ్యలో కొత్త ఓటర్లు నమోదయ్యారన్నారు. లోక్‌సభ ఎన్నికలు జరిగిన ఐదు నెలలకు శాసనసభ ఎన్నికలు జరగ్గా.. ఈ ఐదు నెల్లో మహారాష్ట్రలో 39 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోదయ్యారన్నారు.

## రాజధాని రారాజులెవరో?

*మొదటిపేజీ తరువాయి..*

సంబంధించి పూర్తి సమాచారం ఇవ్వాలని కోరింది. ఫోన్ కాల్ అందుకున్న ఆ 16మంది అభ్యర్థులు ఎవరు? వారికి వచ్చిన నంబర్లు, సంబంధిత సమాచారాన్ని అందించాలని తెలిపింది. దీంతోపాటు ఢిల్లీ ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేలా ఆరోపణలు చేస్తున్నందుకు చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోకూడదో వివరించాలని హెచ్చరించింది.

# ఎమ్మెల్యేలను కంట్రోల్ చేయలేరా?

- ప్రభుత్వం, పార్టీని ఎలా నడుపుతరు?
- తెలంగాణ కాంగ్రెస్ నేతలపై ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీవేణుగోపాల్ ఫైర్!
- అంతర్గత విభేదాలను ఇకపై రచ్చకెక్కించొద్దని విజ్ఞప్తి చేసిన కేసీ
- మనలో మనం కొట్టుకుంటే నిండా మునుగుతాం: సీఎం రేవంత్ రెడ్డి
- ప్రతిఒక్కరూ పార్టీ లైన్‌లోనే ఉండాలి అతిక్రమిస్తే చర్యలు : దీపాదాస్ మున్షి

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**
ఎమ్మెల్యేలను కంట్రోల్ చేయలేరా? ఇలాగైతే ప్రభుత్వాన్ని,పార్టీని ఎలా నడుపుతారని ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీపై ఫైర్ అయ్యారు. గురువారం హైదరాబాద్ లో సీఎల్పీ సమావేశం ముగిసిన అనంతరం సీఎం సహా ఇతర నేతలు ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్లారు. ఈ సందర్భంగా కేసీ వేణుగోపాల్ తో సమావేశమయ్యారు. సీఎల్పీ సమావేశంలో చర్చించిన అంశాలను సీఎం, పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ చెప్పే ప్రయత్నం చేస్తుండగానే కేసీ వేణుగోపాల్ జోక్యం చేసుకున్నట్టు తెలిసింది. పార్టీలో లీడర్లకు, క్యాడర్ కు మధ్య సమన్వయం లేదంటే ఏదైనా అనుకోవచ్చు. మంత్రులకు ఎమ్మెల్యేలకు మధ్య కో ఆర్డినేషన్ లేకపోవడం ఏమిటని నిలదీశారు. అసలు ప్రభుత్వంలో,పార్టీలో ఏం జరుగుతుందో తెలుసా? అని ప్రశ్నించారు. పదేళ్ల తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని పవర్ లోకి వచ్చిన ఏడాదిలోనే పార్టీకి డ్యామేజ్ చేసేలా నిర్ణయాలు ఉన్నాయని ఫైర్ అయ్యారు. ప్రజావ్యతిరేక నిర్ణయాలపై గతంలోనే హెచ్చరించామని అయినా



పరిస్థితి మార్పు లేదన్నారు. మంత్రులకు వ్యతిరేకంగాఎమ్మెల్యేలు సమావేశం అమవుతుంటే ప్రభుత్వంలోని ముఖ్యులకు కనీసం సమాచారం లేదంటే నమ్మాలా? అని ప్రశ్నించారు.

**మనలో మనం కొట్టుకుంటే నిండా మునుగుతాం: సీఎం రేవంత్ రెడ్డి**

కాంగ్రెస్ పార్టీనిఅధికారంలోకి తెచ్చిన ప్రజలకు వ్యతిరేకంగా ప్రభుత్వం పనితీరు ఉందని తాము ఏ ఫీడ్ బ్యాక్ తీసుకున్నా అలాంటి అభిప్రాయాలే వ్యక్తమవుతున్నా యని అన్నారు. ప్రభుత్వం, పార్టీ తప్పిదాలకు పార్టీ ఇన్‌చార్జి వంత పాడుతున్నట్టుగానే దీపాదాస్ తీరు ఉందని మండిపడ్డారు.ముఖ్యమంత్రి నుంచి మొదలుకొని ఎమ్మెల్యేల వరకు తీరు మార్చుకోవాల్సిందేనని తేల్చిచెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటికిప్పుడే వెళ్తే మంచి జరుగుతుందో లేదో క్రాస్ చెక్ చేసుకున్నారా?అని అడిగి తెలుసుకున్నారు. అందరూ కలిసి టీమ్ వర్క్ గా పని చేయాలని అప్పుడే ప్రభుత్వంలో, పార్టీలో ఎలాంటి విభేదాలు లేవన్న అభిప్రాయం ప్రజల్లోకి వెళ్తోందన్నారు. ప్రధాన ప్రతిపక్షం ట్రాప్ లో ప్రభుత్వం పడిపోయిందని ప్రతి సందర్భంలో డిఫెన్సివ్ మోడ్‌లో ప్రభుత్వం ఉంటే పార్టీకి చాలానష్టం వాటిల్లుతుందని అన్నారు. పార్టీని బలోపేతం చేసే చర్యలపై దృష్టిపెట్టా లని సూచించారు. రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు, కులగణన, ఎస్సీ వర్గీకరణ సహా పలు అంశాలపై కేసీకి సీఎం రేవంత్ రెడ్డి నివేదిక అందజేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల మధ్య సమన్వయలోపం స్పష్టంగా కనిపిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో నిర్వహించిన సీఎల్పీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ ముఖ్యుల దగ్గర నాలుగు గోడల మధ్య మాట్లాడుకోవాల్సిన అంశాలను మీడియా ముఖంగా చెప్పడం ఏమిటని ఎమ్మెల్యేలను ప్రశ్నించారు. కేబినెట్‌లో తనతో సహా 12 మంది మంత్రులుంటే మూడో వంతు మంత్రులతో ఎమ్మెల్యేలకు సఖ్యత లేదని ఈ విషయం బాహాటంగా కనిపిస్తుందన్నారు. పార్టీని గెలిపించేందుకు కాంగ్రెస్ జెండా మోసిన క్యాడర్ ను ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదని ఇలాగే ఉంటే పెను నష్టం తప్పదని హెచ్చరించారు. ప్రతిపక్షం అవకాశం కోసం కాచుకొని కూర్చున్నప్పుడు అందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. తాను అందరికీ అందుబాటులో ఉంటానని ఏమైనా సమస్యలుంటే తనను కలిసి చెప్పుకోవాలన్నారు. తనతో చెప్పుకోలేని అంశాలు ఏమైనా ఉంటే తానే ఏఐసీసీ పెద్దలతో మాట్లాడి మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇప్పిస్తానని తెలిపారు. పార్టీలో అంతర్గత విభేదాలను ఇకపై రచ్చకెక్కించొద్దని విజ్ఞప్తి చేశారు. బీసీ గణనపై ప్రజల్లో అపోహలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయకుంటే నష్టపోతామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ పార్టీ లైన్‌లోనే ఉండాలని అతిక్రమిస్తే కఠినంగావ్యవహరించవల్సి వస్తుందని దీపాదాస్ మున్షి హెచ్చరించారు.

# నమ్మి ఓటేస్తే నట్టేట ముంచిన రేవంత్

- దేశానికి వెన్నెముకలాంటి రైతుకే భరోసా కరువు
- పార్టీ ఫిరాయింపులపై సుప్రీం మొట్టికాయలు
- తెలంగాణలో ఉప ఎన్నికలు ఖాయం
- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్

**హైదరాబాద్ - నీలగిరివార్త :**
నమ్మినందుకు ప్రజలను, రైతులను తెలంగాణ ప్రభుత్వం నట్టేట ముంచిందని, ఇప్పటి వరకు 420 మంది రైతన్నల బలవన్మరణం చేసుకున్నారని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దేశానికే వెన్నుముకైన రైతులకు... కుటిల కాంగ్రెస్ పాలనలో వరుస వెన్నుపోట్లు పొడుస్తున్నారని, ఓట్లనాడిచ్చిన హామీలకు లెక్కలేనన్ని తూట్లు పొడుస్తున్నారని దుయ్యబట్టారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో



పంజాబ్‌నే తలదన్నే స్థాయికి తెలంగాణను తీసుకువస్తే.. ఇప్పుడు పెట్టుబడికి పత్తాలేదు.. దిగుబడికి దిక్కులేదంటూ ఆయన విమర్శించారు. రుణమాఫీని ఆగంచేసి.. పెట్టుబడి సాయానికి పాతరేసి.. ముంచేరోజులు తేవడంవల్లే ఈ అనర్థాలని కేటీఆర్ అన్నారు. చలనం లేని సీఎం, బాధ్యత లేని సర్కారు వల్లే.. మళ్లీ తెలంగాణ పల్లె కన్నీరుపెడుతోందన్నారు. మళ్లీ మరణమృదంగం మోగుతోందని.. ఈ ప్రభుత్వానికి చేతనైతే.. ఇకనైనా సాగు సంక్షోభాన్ని తీర్చాలని.. అన్నదాతల ఆత్మహత్యల పరంపరను ఆపాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు తప్పదని, తెలంగాణలో ఉప ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. గురువారం పార్లమెంట్ ఎదుట విజయ్ చౌక్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఇటీవలే సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిందని, వారికి నోటీసులు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు పడేలా సుప్రీంకోర్టులో కొట్లాడతామన్నారు. అంతకుముందు ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీలతో కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్‌ఎస్ బృందం సమావేశమైంది. సిరిసిల్ల వరకు నిర్మాణమవుతున్న జాతీయ రహదారి 365-బీని వేములవాడ నుంచి కోరుట్ల వరకు విస్తరించాలని గడ్కరీని కోరామన్నారు. మిడ్ మానేరు మీదుగా రోడ్ కమ్ రైల్ బ్రిడ్జిను ఏర్పాటు చేసి వేములవాడ మీదుగా కోరుట్లలో జాతీయ రహదారి 63ని దానితో అనుసంధానం చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీలను గవర్నర్ల రూపంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా తన అధీనంలోకి తీసుకోవడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీ వీసీల నియామకానికి సంబంధించిన సెర్చ్ కమిటీల బాధ్యతను గవర్నర్లకు అప్పగించడం సరికాదన్నారు. దేశంలో రాష్ట్రాల హక్కులను హరిస్తూ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిబంధనలు తెస్తే సహించేది లేదన్నారు. యూజీసీ నిబంధనల్లో మార్పులపై బీఆర్‌ఎస్ నేతృత్వంలోని ఆరు పేజీలతో కూడిన విద్యారంగ నిపుణుల సలహాలు, సూచనలను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు కేటీఆర్ అందజేశారు. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి హక్కులకు భంగం వాటిల్లకుండా యూజీసీ నూతన నిబంధనలు రూపొందించాలని కేటీఆర్ కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు పస్తులు

*మొదటిపేజీ తరువాయి..*

మధ్యాహ్న భోజన కార్మికులకు వివాదం తలెత్తడంతో పిల్లలకు అన్నం పెద్దలేదన్న వార్తలు వెలువడ్డాయి. కొన్ని నెలలుగా బిల్లులు చెల్లించకపోవడంతో విద్యార్థులకు కార్మికులు అరకొరగా భోజనం అందిస్తున్నారు. కొన్ని రోజులుగా ఆహారం నాణ్యతా లోపించడంతో వారి పస్తులు ఉంటూ తిరిగి ఇంటికి వెళ్లి భోజనం చేస్తున్నారు. పాఠశాల ప్రిన్సిపల్, మధ్యాహ్న భోజన కార్మికులకు మధ్య వివాదం నెలకొంది. దీంతో విద్యార్థులకు నిన్న భోజనం అందించలేదు. దీనిపై చిన్నారులు తమ తల్లిదండ్రులకు విషయం చెప్పగా ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న డీఈవో నేరుగా పాఠశాల వద్దకు వెళ్లి విచారణ చేపట్టారు. ప్రిన్సిపల్, వంట ఏజెన్సీ కార్మికులపై సీరియస్ అయ్యారు. దీనికి సంబంధించిన వార్తా పత్రికల క్లిపింగులను కేటీఆర్ తన ట్వీట్‌కు జత చేశారు. "పేదల గూళ్లపై బుల్డోజర్లు పంపడంలో ఉన్న ప్రేమ.. బడిపిల్లలకు బుక్కెడు బువ్వపెట్టడంలో లేదా?. అమృత్ స్కీమ్‌ను అప్పనంగా బామ్మర్దికి కట్టబెట్టడంలో ఉన్న తెలివి, బుక్కెడు బువ్వకు అలమటిస్తున్న పసిపిల్లల కడుపు నింపడంలో లేదా?. పారిశ్రామికవేత్త అదానీకి తెలంగాణ వనరులు దోచిపెట్టడంలో ఉన్న శ్రద్ధ.. ప్రభుత్వ పాఠశాలల దీనస్థితిపై లేదా?. మూసీ ప్రక్షాళన పేరుతో మూటలు కట్టి ఢిల్లీకి కట్టలు పంపడంలో ఉన్న ప్రేమ.. భవిష్యత్ భారతావని వారసులైన పసిపిల్లల ఆకలి కేకలపై లేదా?. మంత్రుల సంగతి దేవుడెరుగు, ముఖ్యమంత్రి ఇలాకాలోనే పిల్లల పస్తులు ఉంటున్నారు. మీ ఢిల్లీ బాసులు.. మీ గల్లీ దోస్తుల ఆకలి తీర్చడం కాదు రేవంత్.. ముందు మధ్యాహ్న భోజన పథకంపై దృష్టి పెట్టు. ఒక్కపూట ఫొటోలకు ఫోజులిచ్చి గప్పాలు కొట్టడం కాదు. నిత్యం గుప్పెడు అన్నం అందుతుందో లేదో సమీక్ష చేసి చూడు. ఇది ప్రజాపాలన కాదు.. ప్రజలను వేధించే పాలన" అంటూ ట్వీట్ చేశారు.

## అంతా అధిష్ఠానం అభీష్టమే

*మొదటిపేజీ తరువాయి..*

తన అనుబంధం ఏంటో తెలియని వాళ్లే.. ఏదేదో మాట్లాడుతున్నారని వివరించారాయన. పని చేసుకుంటూ పోవటమే నాకు తెలుసు అని.. ప్రతి విషయానికి వివరణ ఇచ్చుకుంటూ వెళ్లను అంటూ స్పందించారాయన. తెలంగాణ కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్టేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తాను రాహుల్ ఇంటర్వ్యూ కోరలేదని కూడా అన్నారు. అయితే పిసిసి కూర్పు ఓ కొలిక్కి వచ్చినట్లేనని అన్నారు. 'మంత్రివర్గంలో ఎవరు ఉండాలో అధిష్ఠానానిదే తుది నిర్ణయం. నేను ఎవరి పేరు ప్రతిపాదించట్లేదు. ప్రతిపక్ష నేతలపై కేసుల విషయంలో చట్ట ప్రకారమే వెళ్తాం. త్వరగా అరెస్టు చేయించి జైలులో వేయాలనే ఆలోచన మాకు లేదు. సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా పనిచేస్తున్నాం. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని కులగణన సర్వే చేశాం. కులగణనతో ముస్లిం రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయింది. పీసీసీ కార్యవర్గ కూర్పు కొలిక్కి వచ్చింది. దీనిపై ఒకట్రెండు రోజుల్లో ప్రకటన ఉంటుందని అన్నారు. రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ నేను కోరలేదు. రాహుల్‌తో నా అనుబంధంపై తెలియనివాళ్లు మాట్లాడితే నాకేంటి? ప్రభుత్వం, పార్టీలో కీలక నిర్ణయాలు అధిష్ఠానం దృష్టిలో ఉంటాయి. పార్టీ, పార్టీ నేతల మనోభావాలకు అనుగుణంగానే ఉంటా. వ్యక్తిగత నిర్ణయాలు ఎప్పుడూ ఉండవు అని అన్నారు.. పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయడమే నా లక్ష్యం. పని చేసుకుంటూ పోవడమే నాకు తెలుసు. ప్రతి ఒక్క విమర్శకు స్పందించాల్సిన అవసరం లేదు. కులగణనలో బీసీలు ఐదున్నర శాతం పెరిగారు. బీసీలు పెరిగిన విషయాన్ని లెక్కలతో సహా చూశాక భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్ అసెంబ్లీలో అంగీకరించారని సీఎం వివరించారు.

## చంద్రబాబు.. ఆరో స్థానం!

*మొదటిపేజీ తరువాయి..*

ఫలితాలను ప్రజలకు చూపలేం. అందుకే ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరు టీం స్పిరిట్‌తో పనితీరుపై సమీక్షించుకుని పనిచేయాలన్నదే మా ఆలోచన. అందులో భాగంగానే ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు ఇచ్చాం. దస్త్రాల పరిష్కారంలో నిన్న విడుదల చేసిన ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి కాదు.. ఎవరినీ తక్కువ చేయడానికి కాదు. ఎవరు ఏ స్థానంలో ఉన్నారనేది చెప్పడం ద్వారా తమతో తాము పోటీ పడటంతో పాటు, ఒకరితో ఒకరు పోటీ పడి పనిచేయడానికి, పాలనలో వేగం పెంచేందుకు చేసిన ప్రయత్నమే ఇది. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో నేను కూడా నా స్థానాన్ని మరింత మెరుగుపరుచుకోవాల్సి ఉంది 'పీపుల్ ఫస్ట్' విధానంతో నేను, నా కేబినెట్ సహచర మంత్రులంతా పనిచేస్తున్నాము. లక్ష్యాల సాధనకు అడుగులు వేస్తున్నాము. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగి నుంచి సీఎం వరకు అంతా కష్టపడి సమిష్టిగా పనిచేస్తేనే ప్రజల సమస్యలు, కష్టాలు తీర్చి... సమస్యల సుడి గుండంలో ఉన్న రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్ట గలం. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో శాఖల్లో అత్యున్నత ప్రతిభ చూపిస్తారని ఆశిస్తున్నాను" అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. కాగా.. నిన్న ఏపీ కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో సీఎం చంద్రబాబు విడిగా సమావేశమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మంత్రుల ఫైల్స్ క్లియరెన్స్‌పై పెర్ఫార్మెన్స్‌ను సీఎం చదివి వినిపించారు. అలాగే ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు ప్రకటించారు. ఏ మంత్రికి ఏ ర్యాంక్ వచ్చింది.. చివరగా ర్యాంక్ ఎవరికి వచ్చిందనే వివరాలను తెలిపారు సీఎం. మొదటి స్థానంలో ఎన్ఎండీ ఫరూఖ్ ఉండగా.. చివరి స్థానంలో మంత్రి వాసంశెట్టి శుభాష్. ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరవ స్థానంలో నిలిచారు. ఇక కందుల దుర్గేష్ 2వ స్థానం, కొండపల్లి శ్రీనివాస్ 3వ స్థానం, నాదెండ్ల మనోహర్ 4, డోలా బాల వీరాంజనేయులు 5, సీఎం చంద్రబాబు 6వ స్థానం, సత్యకుమార్ 7, లోకేష్ 8, బీసీ జనార్థన్ రెడ్డి 9వ స్థానం, పవన్ కల్యాణ్ 10, సవిత 11, కొల్లు రవీంద్ర 12వ స్థానం, గొట్టిపాటి రవికుమార్ 13, నారాయణ 14, టీజీ భరత్ 15, ఆనం రాంనారాయణరెడ్డి 16, అచ్చెన్నాయుడు 17, రాంప్రసాద్ రెడ్డి 18వ స్థానం, గుమ్మడి సంధ్యారాణి 19, వంగలపూడి అనిత 20వ స్థానం, అనగాని సత్యప్రసాద్ 21వ స్థానం, నిమ్మల రామానాయుడు 22వ స్థానం, కొలుసు పార్థసారథి 23వ స్థానం, పయ్యావుల కేశవ్ 24వ స్థానంలో ఉండగా.. ఇక చివరి 25వ స్థానంలో వాసంశెట్టి సుభాష్ నిలిచారు.

## 10న ఆర్టీసీ కార్మికులతో చర్చలు

- ఆహ్వానించిన కార్మిక శాఖ
- 9వ తేదీన సమ్మెకు నోటీసు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
ఫిబ్రవరి 9లేదా ఆ తర్వాత ఎప్పుడైనా సమ్మెకు దిగడానికి టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ సిద్ధమవుతోంది. హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో ఆపరేషన్స్ ఈడీ మునిశేఖర్‌కు జనవరి 27న సమ్మె నోటీసుతోపాటు 21 డిమాండ్ల పత్రాన్ని కార్మిక సంఘాల నేతలు అందించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆర్టీసీ కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించింది. ఈనెల 10న సాయంత్రం 4గంటలకు చర్చలకు రావాలని ఆర్టీసీ యాజమాన్యం, ఆర్టీసీ జేఏసీకి కార్మికశాఖ కమిషనర్ నోటీసులు జారీ చేశారు. సమస్యల పరిష్కారానికి చర్చలకు ఆహ్వానించినట్టు కార్మికశాఖ పేర్కొంది.

## రుణగ్రస్తులకు ఊరట!

*మొదటిపేజీ తరువాయి..*

సంజయ్ మల్హోత్రా బాధ్యతలు చేపట్టిన తర్వాత నిర్వహించిన తొలి పరపతి విధాన సమీక్ష ఇది. ఆర్‌బీఐ గవర్నర్ ప్రసంగంలోని కీలక అంశాలు ఇలావున్నాయి. ఈ ఏడాది మార్చితో ముగిసే 2024-25 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 6.4శాతం ఉంటుందని కేంద్ర బ్యాంకు అంచనా వేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో వృద్ధి రేటు 6.7శాతం, రెండో త్రైమాసికంలో 7శాతం, మూడో క్వార్టర్‌లో 6.5శాతం, నాలుగో త్రైమాసికంలో 6.5శాతం ఉండొచ్చని అంచనా. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిటైల్ ద్రవ్యోల్బణం 4.8శాతంగా ఉండొచ్చు. ఆహార ద్రవ్యోల్బణం తగ్గొచ్చు. 2025-26లో రిటైల్ ద్రవ్యోల్బణం 4.2శాతంగా నమోదవ్వొచ్చు.కమర్షియల్ బ్యాంకుల ఆర్థిక స్థితి మెరుగ్గా ఉంది. బ్యాంకుల వద్ద సరిపడా ద్రవ్యలభ్యత ఉంది.

**గృహరుణ వినియోగదారులకు తగ్గనున్న ఈఎంఐ**

రెపోరేట్‌ను 25 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో దాని ప్రభావం గృహరుణదారులకు ఊరట కలిగించనుంది. ఆర్‌బీఐ తగ్గించిన రెపో రేటు పావు శాతమే అయినప్పటికీ గృహరుణ వినియోగదారులు నెలవారీ చెల్లించే ఈఎంఐలో చాలావరకు తేడా కనిపిస్తుంది. ఉదాహరణకు 20 ఏళ్ల కాలవ్యవధికి రూ.50 లక్షల రుణం తీసుకుంటే... 9 శాతం వడ్డీ అనుకుంటే నెలకు రూ.44,986 చెల్లించాల్సి ఉంటుంది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో ఆ మొత్తం రూ.44,186కు తగ్గనుంది. అంటే దాదాపు నెలకు రూ.800 ఆదా అవుతుంది. గృహరుణం తీరడానికి ఇంకా పదేళ్ల సమయం ఉందనుకుంటే 120 నెలలకు రూ.800 చొప్పున దాదాపు రూ.96వేల వరకు మిగులుతుంది. ఇది గృహ రుణ గ్రహీతలకు ఉపశమనంగా ఉంటుంది.

## లగచర్లలో మళ్లీ ఉద్రిక్తత!

**పోలీసులపై తిరుగుబావుటా ఎగురవేసిన రైతులు.**

**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :**



సీఎం రేవంత్ రెడ్డికి బిగ్ షాక్ తగిలింది. లగచర్లలో మరోసారి ఉద్రిక్తత చోటు చేసుకుంది. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో ఉద్రిక్తత నెలకొంది. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు అధికారులు భూసర్వే చేస్తున్నారు. ఈ తరుణంలోనే లగచర్లలో 200 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే భూ సర్వే చేయొద్దని రోటీబాండ తండాలో నిరసన తెలుపుతున్నారు. అయితే రోటీబాండ తండాలో నిరసన తెలుపుతున్న రైతులను వెళ్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారు పోలీసులు. అయితే పోలీసులపై తిరుగుబావుట ఎగురవేశారు రైతులు. దీంతో పోలీసులు, రైతుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఈ తరుణంలోనే లగచర్లలో మరోసారి ఉద్రిక్తత చోటు చేసుకుంది.

## మోదీ విదేశీ టూర్ ఖరారు

- 10నుంచి 12వ తేదీ వరకు ఫ్రాన్స్‌లో పర్యటన
- 12, 13 తేదీల్లో అమెరికాలో టూర్

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** ప్రధాని నరేంద్ర మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటనకు షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 10నుంచి 12వ తేదీ వరకు ఫ్రాన్స్‌లో; 12, 13 తేదీల్లో అమెరికాలో ఆయన పర్యటిస్తారని కేంద్ర విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు. పారిస్‌లో జరిగే కృత్రిమ మేధ సదస్సులో పాల్గొనేందుకు ఈ నెల 10వ తేదీన మోదీ ఫ్రాన్స్‌కు బయల్దేరి వెళ్లనున్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ తో కలిసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారని తెలిపారు. కెడారచీ థర్మో న్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్‌ను ప్రధాని పరిశీలించనున్నారని మిస్రీ తెలిపారు. అనంతరం 12వ తేదీ సాయంత్రానికి వాషింగ్టన్ డీసీకి చేరుకోనున్న మోదీ.. 13వ తేదీన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో భేటీ అవుతారని సమాచారం. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి భేటీ కాబోతున్న ప్రధాని మోదీ.. ఈ సందర్భంగా ఆయనతో పలు అంశాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశముంది. పలు దేశాలపై ట్రంప్ టారిఫ్‌లు విధిస్తున్న నేపథ్యంలో మోదీ అమెరికా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

## కులానికొక్కటి!

*మొదటిపేజీ తరువాయి..*

లక్ష్మణ్‌కు ఈ పదవి దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే విధంగా ఓసీ కోటాలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిణ్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేరు పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. మైనార్టీ వర్గం నుంచి భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ అజారుద్దీన్, నాంపల్లి నుంచి పోటీ చేసిన ఫిరోజ్ ఖాన్ పేర్లు పరిశీలో ఉన్నాయని సమాచారం. ఎస్టీలకు సంబంధించిన వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టు ఈసారి లంబాడా కమ్యూనిటీకి కేటాయించే చాన్స్ ఉంది. బెల్లయ్య నాయక్, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.

## నీతి ఆయోగ్‌తో చంద్రబాబు భేటీ

*మొదటిపేజీ తరువాయి..*

నీతి ఆయోగ్ ప్రతినిధి బృందంతో సీఎం చంద్రబాబు భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవలే 16వ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ పనగారియాను సీఎం చంద్రబాబు, పయ్యావుల కలిసిన విషయం తెలిసిందే. నీతి ఆయోగ్ ప్రతినిధి బృందంలో కీలక బృందం ఈరోజు ఏపీకి వచ్చారు. ఏ.ముత్తు కుమార్ ఐఎఎస్, పార్థసారథి రెడ్డి ఐఎఎస్. కె. కిషోర్ భేటీలో పాల్గొన్నారు. అలాగే నీతిఆయోగ్ వైస్ చైర్మన్ సువన్ బేరీ ఈ భేటీకి ప్రాతినిధ్యం వహించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, వికసిత్ ఏపీ- 2047 విజన్ డాక్యుమెంట్‌పై ప్రధానంగా చర్చించనున్నారు. ఏపీకి ఉన్న అప్పులు వాటితో పాటు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై సమావేశంలో చర్చ జరుగనుంది. రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితిని వారికి వివరించనున్నారు. 16వ ఫైనాన్స్ కమిషన్‌ను కూడా కలిసిన నేపథ్యంలో రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రప్పించుకోవడంతో పాటు పన్నుల్లో వాటా, వివిధ కేంద్ర ప్రయోజిత పథకాల్లో రావాల్సిన వాటాలపైన రాష్ట్రం తీసుకుంటున్న చర్యలు, సంక్షేమానికి సంబంధించిన అంశాలపై వీరి భేటీలో సుదీర్ఘంగా చర్చ జరిగే అవకాశం ఉంది.

## ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట

*మొదటిపేజీ తరువాయి..*

జరిగి, విద్యార్థులు ఆస్పత్రిపాలు కావడం ఈ ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని చెప్పారు. సామాజిక మాధ్యమం ఎక్స్‌లో రేవంత్ ప్రభుత్వం పై హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఒకటి కాదు రెండు కాదు గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కేసులు వందల్లో నమోదయ్యాయని అన్నారు.వందల మంది విద్యార్థులు ఆస్పత్రి పాలు కాగా, పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ ఆహారం విద్యార్థులకు పెడితే అరెస్టులు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించారని గుర్తుచేశారు.అయినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా గురుకులాల తీరు ఉందని విమర్శించారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త



తెలుగు దిన పత్రిక మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు శనివారం 8-2-2025 03

## బీసీ సంఘం ఆధ్వర్యంలో సన్మానం

**మల్టీ టాలెంటెడ్ అవార్డు గ్రహీత ముసిని అంజిబాబు**



దేవరకొండ నీలగిరి వార్త

కళ ఎవరి సొత్తు కాదని కష్టించి పనిచేస్తే విజయం బావుటవుతుందని బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు దేవరకొండ పట్టణానికి చెందిన ఫోక్ యాక్టర్ వ్యాపారి జర్నలిస్ట్ రియల్ ఎస్టేట్ ఇటీవల మల్టీ టాలెంటెడ్ అవార్డును పొందడం పట్ల శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు సన్మాన గ్రహీత అంజిబాబు ముసిని మాట్లాడుతూ తను అనుకున్న లక్ష్యాలను నెరవేరే ఇంతవరకు శ్రమిస్తూ ముందుకు వెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చోల్లేటి భాస్కరాచారి, కూరెళ్ళ కృష్ణమాచారి ,మాకం చంద్రమౌళి, అంకం చంద్రమౌళి, భాష శిరముని రాములు యాదవ్, రిటైర్డ్ ఉపాధ్యాయులు రఘుపతి, పెద్దన్న ,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు .కార్మికులకు నిరుద్యోగులకు వ్యతిరేకమైన బిల్లు



నీలగిరి వార్త గరిడేపల్లి

.మండల కేంద్రంలో శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లు రైతు. కార్మిక నిరుద్యోగు లకు వ్యతిరేకంగా ఉందని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ మాట్లాడుతూ కేంద్రం రైతు రాజ్యం అని చెబుతూ మన ప్రవేశపెట్టిన బిల్లులో రైతాంగానికి ఒరిగిందేమీ లేదని వ్యవసాయానికి సబ్సిడీలు మొత్తం ఎత్తివేసి రైతు రాజ్యం అని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు బిజెపి అధికారులకు వచ్చిన నాటి నుంచి కార్పొరేట్ల సంస్థలకు కొమ్ముకాస్తూ నూటికి 75 శాతం ఉన్న రైతులు కార్మికులకు వ్యతిరేకంగా పనిచేస్తూ 20 శాతం ఉన్న పెట్టుబడిదారుల చేతుల్లో సంపద మొత్తం ఉందని యాకూబ్ అన్నారు ఆ దానికి దీపావళి పండుగ సందర్భంగా 750 కోట్లు రుణమాఫీ చేసి పేద ప్రజలకు ఏం చేశారని అన్నారు మొత్తం దేశాన్ని ప్రైవేటుపరం చేస్తూ రైల్వేలు విమానాశ్రయాలు బొగ్గు గనులు చివరికి దేశానికి 10 రూపాయలు సంపాదించే సంపద ఎల్ఐసి ని కూడా ప్రైవేట్ వ్యక్తుల్లో పెట్టి ఈ దేశాన్ని దోచుకోవటం కోసం కులం మతాల మధ్య చిచ్చు పెడుతుందని యాకూబ్ అన్నారు ఈ ఆందోళన ఇంతటితో ఆపకుండా దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా ప్రచారం చేయనట్టు యాకూబ్ తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య మాజీ సర్పంచ్ దోసపాటి భిక్షం అంబటి బిక్షం మాజీ ఎంపీటీసీ కేనాల సుశీల సారెడ్డి సైదిరెడ్డి మాజీ సర్పంచ్ యమ గాని వెంకటేశ్వర్లు యానాల సోమయ్య బొల్లెపల్లి శ్రీనివాస్ సారు రెడ్డి సైదిరెడ్డి మండవ సైదులు రాయిరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అమ్మ రమాబాయి 127వ జయంతి

**పాలకీడు మండల కేంద్రంలో**

**పాలకీడు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కొత్తపల్లి సుందరయ్య ఆధ్వర్యంలో**



నీలగిరి వార్త పాలకీడు

జననం– ఫిబ్రవరి 7, 1898

మాతా రమాబాయి బాబాసాహేబ్ డా. అంబేద్కర్ భార్యగా కేవలం కొందరికే తెలుసు. తెలిసిన వారు కూడా కేవలం ఆ రెండు , మూడు కులాల వారే.

ఒక మహోన్నత వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దిన మహోపాధ్యాయురాలు. చదువుకోక పోయిన విద్య యొక్క విలువను ఔపాసన చేసిన మహిళ. చేపలు అమ్ముకునే భీకూ ధోత్రే, రుక్మిణి లకు దపోలి, రత్నగిరి– మహా రాష్ట్ర లో పుట్టింది. ఏప్రిల్ 4, 1906 లో డా.అంబేద్కర్ తో వివాహం జరిగింది. అప్పుడు ఆమెకు 9 ఏళ్లు, బాబాసాహెబ్ కు 15 .ముంబాయి, బైకులా కూరగాయల మార్కెట్లో వీరి వివాహం జరిగింది. ఆమె డా. అంబేద్కర్ ను "సాహెబ్" అని, అతడు ఆమెను ఆప్యాయంగా "రాము"అని పిలిచేవాడు.

5 గురు సంతానం. యశ్వంత్, గంగాధర్,ఇందు( కూతురు), రాజరత్న. యశ్వంత్ 1977 వరకూ జీవించి ఉండగా మిగిలిన ముగ్గురూ చిన్న వయసులోనే చనిపోవడానికి ప్రధాన కారణం– పేదరికం, ఆకలి, అనారోగ్యం. డా. అంబేద్కర్ ఉన్నత విద్యను అభ్యసించి భారత్ తిరిగి వచ్చిన తరువాతే వారి ఆర్థిక పరిస్థితి కుదుటపడింది. ఆమె అనారోగ్యంతో సతమతమౌతున్నా డా.అంబేద్కర్ దాదాపు 10 సం. ఆమెను చూసే తీరిక లేనంత పని, అంతా తన అణగారిన ప్రజల కోసం. వారిని మేల్కొలపడం కోసం. దేశం కోసం .. ఆమెను నిర్లక్ష్యం చేయకతప్పలేదు . చనిపోయే ముందు సుమారు 6 నెలలు ఆమె మంచం మీదే గడిపింది. చనిపోయిన ముందు రోజు రాత్రి డా. అంబేద్కర్ ప్రక్కనే ఉండి ఓదార్చే ప్రయత్నం చేసారు.

బిడ్డలను అర్ధాకలి ఉంచుతూ ,ఆమె ఆకలి పడుతున్న రాత్రులు లెక్కలేనన్ని ఉన్నాయి. బిడ్డలు ఒక్కొక్కరూ అనారోగ్యంతో, పౌష్టికాహారం లోపంతో ప్రాణాలు కోల్పోతున్నా ఆమే మొక్కవోని దీక్షతో ఆమెను ఆమె ఓదార్చుకుంటూ, బాబాలాహెబ్ ను ఓదారుస్తూ అతడి ఉన్నత విద్యకు , సామాజిక ఉద్యమాలకు, రాజకీయ ఉద్యమానికి అందించిన సహకారం అనన్య సామాన్యం. అప్పుడప్పుడు ఆమె కష్టపడి సంపాదించిన సొమ్మును డా. అంబేద్కర్ కు పంపుతూ అతడి ఆశయ సాధనకు ఆటంకం రాకుండా చూసుకోవడం లోనే ఆమె త్యాగం ఉంది. సాహచర్యానికి నిలు నెత్తి నిదర్శనం రమాబాయి. కలిసి ఉండ లేకపోయినా కలిసి కట్టుగా దేశాన్ని ముందుకు నడిపించిడంలో ఇద్దరిదీ ఒకే రకమైన పాత్ర. అతడి వెనుక ఉన్న ఏకైక అండ ఆమె. డా. అంబేద్కర్ ఏమి సాధించాలని పట్టుదలతో అన్ని త్యాగాలు చేసారో, అన్ని త్యాగాలకూ ఆమె సమిధి గా ఆహుతి అయింది, అతడి త్యాగ ఫలితాలకు సహకరించింది. పేద పిడకలను చేసి అమ్మి పిల్లలను సాకింది , వంట కూడా పిడకలతోనే. డా. అంబేద్కర్ 1940లో (1935లో రమాబాయి చనిపోయారు)రాసిన "థాట్స్ ఆన్ పాకిస్తాన్ " మాతా రమాబాయికి అంకితమిచ్చి ఆమె పట్ల తన ప్రేమను చాటుకున్నాడు. సహృదయురాలని, పరిపక్వత కలిగిన మహోన్నతరాలని, స్వచ్ఛమైన మనస్కురాలని ఆమెను ప్రస్తావించాడు. ఆమె ప్రతీ త్యాగం బాబాసాహెబ్ ద్వారా దేశానికి అంకితమైనది. భారత్ దేశం "మదర్ ఇండియా" గా కలకాలం గుర్తుండిపోయే వ్యక్తిత్వం.ఈ కార్యక్రమంలో పాలకీడు మండలంలో కుల భేదాలు లేకుండా ఎస్సీ, ఎస్టీ, బిసి ఓసి మైనారిటీ వారు అందరూ కలిసి ఈ ప్రోగ్రాములు విజయవంతం చేశారు.

# రాబోయే స్థానిక సంస్థల్లో బీజేపీ సత్తా చాటాలి

**ప్రభుత్వం ఎప్పుడు ఎన్నికలు పెట్టినా ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలి**

**పార్టీ లో పని చేసిన ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత ఉంటుంది**

**కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి**





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా అధ్యక్షులుగా నూతనంగా నియమించబడిన నీలం చిన్న రాజులు ప్రమాణ స్వీకార కార్యక్రమం బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఉదయం 11.44 నిమిషాలకు బీజేపీ మాజీ అధ్యక్షురాలు అరుణా తార నుండి నీలం చిన్న రాజులు జిల్లా అధ్యక్ష బాధ్యతను స్వీకరించడం జరిగింది. అనంతరం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేయటం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల్లో బీజేపీ సత్తా చాటాలనీ, వార్డు సభ్యులు మొదలుకొని సర్పంచ్, ఎంపీటీసీ ,జెడ్పీటీసీ,కౌన్సిలర్ ఇలా అన్ని స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు గెలిచేల ఇప్పటి నుండే పని చేయాలనీ అన్నారు. ప్రభుత్వం ఎప్పుడు ఎన్నికలు పెట్టినా ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలనీ పిలుపునిచ్చారు. పార్టీ లో పని చేసిన ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత ఉంటుందనీ అన్నారు. ప్రతి బీజేపీ కార్యకర్త అయితే పోటీ చేయాలి లేకపోతే పోటీ చేసిన కార్యకర్త కోసం పని చేయాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ విస్తరించి అంతట గెలిచి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నాలుగు అసెంబ్లీ లు బీజేపీ గెలిచేలా ఇప్పటి నుండే ప్రణాళిక సిద్ధం చేయాలనీ అన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి జయశ్రీ, సీనియర్ నాయకులు మురళీధర్ గౌడ్, బాణాల లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి నేరెళ్ళ ఆంజనేయులు, నాయకులు కృష్ణారెడ్డి, రవీందర్ రావు, కిషన్ రావు, విపుల్, రాము వివిధ మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా నామినేషన్ వేసిన ప్రసన్న హరికృష్ణ

**- భారీగా తరలి వచ్చిన పట్టభద్రులు**

**- ఓగ్గు డోలు నృత్యాలు, డప్పు చప్పులతో ర్యాలీగా కలెక్టరేట్ వరకు వచ్చిన ప్రసన్న హరికృష్ణ**

**- ర్యాలీ పొడవున నీరాజనం పలికిన గ్రాడ్యుయేట్స్, నిరుద్యోగులు**

**- స్వచ్ఛందంగా వచ్చిన 5 వేల పట్టభద్రులు, అభిమానులతో ర్యాలీ గా వచ్చి నామినేషన్ వేసిన ప్రసన్న హరికృష్ణ**

**- ప్రశ్నించే గొంతుకగా పట్టభద్రుల,నిరుద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపేందుకే రాజకీయాల్లోకి**





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కరీంనగర్ నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ ప్రసన్న హరికృష్ణ శుక్రవారం అను చరగణం, మద్దతుదారులు, అభిమానులు, పట్టభద్రులు భారీగా వెంట తరలి రాగా నామినేషన్ ధాఖాలు చేసారు. కరీంనగర్ ఎస్సారార్ కాలేజీ నుండి ఓగ్గుడోలు నృత్యాలు, అభిమానుల నృత్యాలుతో ఓపెన్‌టాప్ జీపులో కోర్టు చౌరస్తా, ఆర్ అండ్ బి గెస్ట్ హుజ్ , తెలంగాణ చౌక్ ,ప్రతిమ మల్టీప్లెక్స్ మీరుగా కలెక్టరేట్ చేరుకుని తన నామినేషన్‌ను ధాఖాలు చేసారు. ర్యాలీకి ముందు ఎస్సారార్ కాలేజీ వద్ద భారీగాతరలి వచ్చిన పట్టభద్రులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మీరు ఉన్నరనే భరోసాతో ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచానని, యువతకు, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేలా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మాటిచ్చారు.హరికృష్ణకు మద్దతుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ గౌడ్.

నామినేషన్ వేసిన అనంతరం కలెక్టరేట్ వద్ద మీడియా పాయింట్ వద్ద విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ తన 19 సంవత్సరాల ప్రభుత్వ ఉద్యోగ జీవితానికి రాజీనామా చేసి నిరు ద్యోగులు, ఉద్యోగులు, యువత పక్షాణ ప్రశ్నించే గొంతుకనై వారి సమస్యలను పరిష్కరింప చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చానన్నారు. పట్టభద్రులు, మేధావులు మౌనం వీడాల్సిన సమయం ఆసన్నమైనదని, ఇప్పుడు మౌనం వీడకుంటే ఎప్పటికి మౌనంగా ఉండాల్సి వస్తుందన్నారు.

విద్యావ్యాపారం చేసే వ్యక్తులు, ఊసరవెల్లి రంగులు మార్చి నట్టు, తోడేలు జింక చర్మం కప్పుకున్నట్లుగా రాజకీయాల్లోకి వస్తున్నారని వారికి తగిన బుద్ది చెప్పాలన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఫీజుల్లో నయా పైసాకూడా తగ్గించలేని వారు ఇప్పుడు విద్యార్థులకు న్యాయం చేస్తామని, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా చెస్తానని ఉత్తర కుమారుడిలా ప్రగాల్భలు పలుకు తున్నారని ఆయన ఎద్దేవా చేసారు. ఐఐటి, నీట్, అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో విద్య అందిస్తున్నమని విద్యార్థుల, వారి తల్లిదండ్రులను పీడించి వేలాధి కోట్ల రూపాయలు ఆస్తులు, బిల్డింగ్‌ల మీద బిల్డింగ్‌లు కట్టిన వ్యక్తులు ఇప్పుడు వాటిని కాపాడుకోవడానికే రాజకీయాల్లోకి వచ్చారన్నారు. పట్టభద్రులు, యువత, నిరుద్యోగులు, ఉద్యోగులు వాస్తవాలు గమనిం చాలన్నారు. మీ వాడిగా, మీ గొంతుకగా, మీ సమస్యల పరిష్కరానికి నిత్యం పోరాటం చేయడానికే పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ వేయడం జరిగిందన్నారు.

మీరు ఇస్తున్న ప్రోత్సాహం నేను ఎన్నటికి మరిచి పోను, మీలో ఒక్కడిగా మీ సమస్యల పరిష్కరానికి శక్తివంచన లేకుండా పోరాటం చేస్తానని, మీ సమస్యలను పరిష్కరింపచేస్తు పట్టభద్రు లకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో నిత్యపోరాటం చేస్తానని ఆయన ఈ సందర్భంగా పట్టభద్రులకు, నిరుద్యో గులకు మాటిచ్చారు. ఈ నామినేషన్ల కార్యక్రమంలో బీసీ సం ఘాల నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, నిరుద్యోగులు, పట్టభద్రులు మరియు ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణను అప్పుల కుప్ప చేసింది బీఆర్ఎస్

**ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం**

**తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**





నీలగిరి వార్త, సూర్యాపేట:-

లక్షల కోట్ల రూపాయలు అప్పు తెచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు, బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని, అయితే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ముందుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి చెప్పారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.

ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని కోలుకోలేని విధంగా నాశనం చేశారని ఆరోపించారు. కెసిఆర్ అసమర్ద పాలన వలన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగా లలో దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత సంవత్సరం కాలంలో అనేక హామిలను అమలు చేసిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలు చేసి ప్రజా రంజకంగా ప్రజా పాలన నడుస్తుందన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో 55 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారని వివరించారు.

కులగణను, ఆర్థిక సామాజిక సర్వేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమర్ధవంతంగా నిర్వహించిందని కొనియా డారు. బిసిల జనాభాను, వారి ఆర్థిక స్థితిగతులను సర్వే చేయడం ద్వారా వారికి రాజ్యాంగ ఫలాలు అందడానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని ముందడుగు వేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల కులగణన, ఆర్థిక సర్వేను చేపట్టి, సంక్షేమ ఫలాలు, అభివృద్ధి అట్టడుగు వర్గాల ప్రజలకు చేరే విధంగా పనిచేస్తుందని వెల్లడించారు.గణతంత్ర దినోత్స వం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాలను ప్రారం భించిందని ఆయన అన్నారు. నూతనంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకాలు ప్రారంభించారని వివరించారు. ఎకరం పొలం వున్న రైతులకు రైతు భరోసా డబ్బులు వారి బ్యాంకు ఖాతాలలో జమ అయినా యని చెప్పారు.మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.జగదీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కి పాలన చేతకాదని విమర్శలు చేయడాన్ని రమేష్ రెడ్డి తప్పు పట్టారు. బీ ఆర్ఎస్ వారి పాలనలో నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ ఫాం హౌస్ కే పరిమితం అయినారని ధ్వజమెత్తారు. ఏనాడు సచివాలయానికి నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ వచ్చిన దాఖలాలు లేవని అన్నారు. కెసిఆర్ ఏనాడు అధికారులతో గాని మంత్రు లతో గాని సమీక్ష చేయలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ కి 135 ఏళ్ల చరిత్ర వుందని, జగదీష్ రెడ్డి తండ్రి కి, తాతకు కాంగ్రెస్ పాలన తెలుసని అన్నారు. దేశంలో సంస్కరణలు తీసుకుని వచ్చింది ఇందిరాగాంధీ అని, శాస్త్ర సాంకేతిక రం గాలలో అభివృద్ధి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అని, దేశం కోసం ప్రాణాలర్పించిన చరిత్ర కాంగ్రెస్ నాయకులదని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షఫీ ఉ ల్లా, ముదిరెడ్డి రమణారెడ్డి, వెలుగు వెంకన్న, గట్టు శ్రీనివాస్, వల్దాస్ దేవేందర్, పిల్లల రమేష్ నాయుడు, ఫరూక్, సైదిరెడ్డి, కుంచం అంజయ్య, నరేడ్ల సోమయ్య, ఉపేందర్, కరుణాకర్ రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఔరంగాబాద్ తండా బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ పూల్ సింగ్ నాయక్ కాంగ్రెస్ కార్యకర్తలపై దాడి




నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 07:
హవేలీ ఘనపూర్ మండలం ఔరంగాబాద్ గ్రామ పంచాయ తీ తండాలో రోడ్డు వెడల్పు విషయంలో కాంట్రాక్టర్ తో కుమ్మక్కైన బిఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలను వెంబడి తీసుకొని వచ్చిన మాజీ సర్పంచ్ పూల్ సింగ్ నాయక్ కాంగ్రెస్ కార్యకర్తలపై కర్రల తో రాళ్లతో దాడి చేశారు.ఇదే రోడ్డుకు స్థలం నా వైపు నేను ఇవ్వనని మీ వైపే ఇవ్వాలని బిఆర్ఎస్ కార్యకర్తల ను వెంబడి వేసుకొని పరిగెత్తుతూ కాంగ్రెస్ కార్యకర్తలపై అకస్మాత్తుగా వచ్చి మాపై కర్రలతో రాళ్లతో దాడి చేసి మా కాళ్లు,చేతులు,నడుములకు అధికంగా దెబ్బలు తగలడంతో మాలోత్ తౌర్యది చేయి విరిగింది.మాలోత్ దేవుల నాయక్ ది కాలు విరిగింది. మాలోత్ పూల్ సింగ్ కు కడుపులో ఇష్టం వచ్చినట్లుగా తన్నగా ఊపిరాడక మతిస్థిమితంలో పడి పోయాడు.ఇలాగే మాజీ సర్పంచ్ అనే వ్యక్తి గత ఐదు సంవత్సరాల నుండి నేటి వరకు మాపై దాడీలు చేపిస్తూనే ఉన్నాడని బాధితులు తెలిపారు.ఇలా చేస్తున్నారనే భయంతో మేము ఇంట్లో పడుకోవడానికి నిద్ర లేకుండా వారు మా పైకి ఎప్పుడు వచ్చి ఏం చేస్తారనే భయాందోళనలతో కాంగ్రెస్ కార్యకర్తలు ఆందోళనచెందా రు.అలాగే భయభ్రాంతులకు గురిచేస్తూ మాపై వారికి ఇష్టం వచ్చినట్లుగా దుర్భాషలతో తిడుతూ మా భార్యలను పిల్లలను చూడకుండా మాపై దాడి చేయడంతో మేమంతా హాస్పిటల్ పాలైనామని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఆందోళన చెందుతున్నారు.మాపై దాడికి పాల్పడిన బిఆర్ఎస్ మాజీ సర్పంచ్,కార్యకర్తలపై తగిన గట్టి చర్యలు తీసుకోవాలని వారు అధికారులకు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నేడు మెదక్ పట్టణంలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం

### విద్యుత్ ఏడిఈ మోహన్ బాబు, పట్టణ ఏఈ నవీన్

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 07:
మెదక్ పట్టణంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ నేపథ్యంలో మెయింటెనెన్స్ పనులు జరుగుతాయని మెదక్ పట్టణ ట్రాన్స్కో ఏడీఈ మోహన్‌బాబు,ఏఈ నవీన్‌తెలిపారు. జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా నాణ్యమైన విద్యుత్తును అందిండచంతో పాటు వేసవి కాలంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు పట్టణంలోని విద్యుత్తు సబ్ స్టేషన్ మెయింటెనెన్స్,ఇతర పనులు చేయడంతో పాటు పట్టణంలోని అవసరమైన ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు,ఆయా పనులు చేపట్టనున్నందున మెదక్ పట్టణంలో శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మెదక్ ట్రాన్స్‌కో ఏడీఈ మోహన్‌బాబు, పట్టణ ఏఈ నవీన్ శుక్రవారం ఒక ప్రకనలో తెలిపారు.ఈ సందర్భంగా మెదక్ పట్టణంలో శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కరెంట్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంద ని ఏడీఈ,ఏఈలు పేర్కొన్నా రు.ఈ విషయంలో పట్టణ ప్రజలు సహకరించాలని ఏడీఈ మోహన్ బాబు,ఏఈ నవీన్ లు కోరారు.

# సుభాష్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేసిన హైకమాండ్

### నాగిరెడ్డిపేట్ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణరావు ఠాకూర్



ఎల్లారెడ్డి
గత కొన్ని రోజుల క్రితం ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఒక మీటింగ్‌లో ఎమ్మెల్యే పై మరియు పార్టీని దుర్భషాలాడినందుకు హైకమాండ్ ఇట్టి విషయాన్నీ తీవ్ర మైన కఠిన చర్యగా తీస్కొని సస్పెన్షన్ జారీ చేసింది.ఇకపై పార్టీకి సుభాష్ రెడ్డికి ఎటువంటి సంబంధం లేదని తేల్చి చెప్పిన కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ పార్టీలోనే ఉండి కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేస్తే ఊరుకునేది లేదు అది ఏ లీడర్ అయినా సరే సస్పెండ్ అవ్వాల్సిందే మీ లక్ష్మణ్ ఠాగూర్ కాంగ్రెస్ పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ అంటే క్రమశిక్షణ గల పార్టీ అని పేర్కొన్నారు.

# కన్నుల పండుగగా ఒమన్ మస్కట్‌లో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి కళ్యాణం

### పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్






నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్
ఒమన్(మస్కట్) దేశంలోని బర్క సిటీ ఒమన్ తెలంగాణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది స్వామి వారికి ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పట్టు వస్త్రాలు సమ ర్పించారు స్వామివారిని దర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం తొలిసారిగా మస్కట్‌లో జరగడం ఆనందదాయకం భక్తుల కోర్కెలు తీర్చే స్వామివారి కృప అందరికీ ఉండాలని దేశ విదేశాల్లో ఉన్న భక్తులకు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.

# నాణ్యమైన గుణాత్మక విద్య,నూతన మెనూ పగడ్బందీగా అమలు

### శుక్రవారం రాత్రి నర్సాపూర్ పట్టణంలోఅల్లూరి సీతారామ రాజు గిరిజన గురుకులంలో జిల్లా కలెక్టర్ రాత్రి బస

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 07:
మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలో మెరుగైన విద్యా బోధన సరైన వసతులు సౌకర్యాలు విద్యార్థులకు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నర్సాపూర్ పట్టణంలోని అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకులంలో కలెక్టర్ రాత్రి బస చేశారు.అంతకు ముందు విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. హాస్టల్ పరిసరాలు,వంటగది, స్టోర్ రూమ్,భోజనం తయారీ చేసే విధానాన్ని పర్యవేక్షించా రు.అనంతరం విద్యార్థులతో కలిసి అక్కడే భోజనం చేసిన కలెక్టర్ వారికి తగు సలహాలు, సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకులంలో 540 విద్యార్థులు వసతి పొందుతున్నారని జిల్లాలో హాస్టల్లోని భోజన నాణ్యత మెరుగైందని,విద్యార్థినీ, విద్యార్థుల వ్యక్తిగత, పరిశుభ్రత,మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. జిల్లావ్యాప్తంగా విద్యార్థుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు లేవని ఆయన తెలిపారు.ప్రస్తుతం105 హాస్టల్లో మెరుగైన వసతులు ఉండేలా జిల్లా అధికారులు అంతా పనిచేశారని,జిల్లాస్థాయిలో అయ్యే వసతుల ఏర్పాట్లను పూర్తి చేశామని అన్నారు. పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నా మని త్వరలో పరీక్షలు ఉన్నందున విద్యార్థులలో ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు పని చేస్తున్నామని తెలిపారు.విద్యలో అత్యంత వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఇటు ఉపాధ్యాయులకు విద్యా బోధనపై అవగాహన కల్పిస్తూ తల్లిదండ్రులతో మాట్లాడి జిల్లాలో పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్,శ్రీనివాస్,ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు ఆర్థిక సహాయంకై ప్రభుత్వానికి విజ్ఞప్తి




### కొండ దేవయ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పోలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న సిరిసిల్లా జిల్లా వేములవాడ వాగ్దేవి హైస్కూల్ లో చదువుతున్న బీసీ కులానికి చెందిన నేరేళ్ళ శివ సుధన్వీ మల్యాల గ్రామము చందుర్తి మండలం మరియు వాణిక చైతన్య నాంపల్లి గ్రామానికి చెందిన క్రికెట్ క్రీడాకారులు ఇటీవల హిమాచల్ ప్రదేశ్ లో జరిగిన క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొని విజయాన్ని సాధించి చాంపియన్ ట్రోఫీ అందుకున్న క్రికెట్ క్రీడాకారులను బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ గార్లు నిన్న రాత్రి మున్నూరు కాపు సంఘ భవనంలో శాలువాతో సన్మానించి వారిని అభినందించారు హిమాచల్ ప్రదేశ్‌లో క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొని చాంపియన్ ట్రోఫీ సాధించిన శివ సుధన్వీ చైతన్యలు ఈ నెల 28 న ఇంటర్ నేషనల్ స్థాయిలో శ్రీలంకలో జరిగే క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొని క్రికెట్ ఆడుటకు ఎంపికైనారు భారత దేశం నుండి జరిగే క్రికెట్ మ్యాచ్ లో మన తెలంగాణలోని మన ప్రాంతం నుండి పాల్గొనడం మనకు గర్వకారణం అని కొండ దేవయ్య పొలాస నరేందర్ అన్నారు.ఇంటర్ నేషనల్ స్థాయిలో శ్రీలంకలో జరిగే క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొని క్రికెట్ మ్యాచ్ ఆడుటకు గాను అయ్యే విమాన ప్రయాణం వసతి సౌకర్యం మరియు బోజన సౌకర్యం తదితర ఖర్చులను స్పోర్ట్స్ అథారిటీ వారు మరియు రాష్ట్ర ప్రభుత్వం వారు భరించాలని కొండ దేవయ్య పొలాస నరేందర్‌లు ప్రభుత్వాన్ని కోరారు బీసీ విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యం ఉన్నప్పటికీ ఆర్థిక స్థోమత బాగలేనందున రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహాయాన్ని అందించాలన్నారు ఇంటర్ నేషనల్ స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొనే విధంగా క్రీడాకారులను తయారు చేసిన వాగ్దేవి పిటీ దొబ్బ మహేష్ స్కూల్ కరస్పాండెంట్ గుండెల్లి పర్శరాములు రామకృష్ణ శ్రీనివాస చారీ శ్రీనివాస నాయక్‌లను కొండ దేవయ్య పొలాస నరేందర్‌లు అభినందించారు కార్యక్రమంలో బీసీ సాధికారిత సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మారం కుమార్ జిల్లా అధికార ప్రతినిధి మైలారం రాముతో పాటు పలువురు స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు..

# జాతీయ ఉత్తమ సేవా పురస్కారానికి జమీల్ ఎంపిక



నీలగిరి వార్త కామారెడ్డి జిల్లా ప్రతినిధి:-
జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా చిలకలూరిపేటలో ఈ ఆదివారం నిర్వహిస్తున్న శ్రీ సాయి సేవా భగవాన్ జాతీయ ఉత్తమ సేవా పురస్కారానికి కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా జమీల్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారికి జయ జయ సాయి ట్రస్ట్ ఫౌండర్,ప్రెసిడెంట్ డాక్టర్ పూసపాటి బాలాజీ ఈ అవార్డులను ఆదివారం రోజున అందజేయడం జరుగుతుందని, వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇస్లావత్ సంతోష్ మృతి బాధాకరం



నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:
కొండమల్లేపల్లి మండలం దేవరోని తండాకి చెందిన ఇస్లావత్ సంతోష్ (22) యాచారం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు మృతి చెందడం బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు రమావత్ దస్రునాయక్ అన్నారు. శుక్రవారం దేవరోని తండాలో ఇస్లావత్ సంతోష్ మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సంతోష్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇస్లావత్ సంతోష్ మృతి దేవరోని తండా గ్రామ ప్రజలకు తీరనిలోటు అని ఆయన అన్నారు. సంతోష్ ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని ప్రార్థించారు. సంతోష్ కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట గుమ్మడవెల్లి మాజీ సర్పంచ్ లింగం యాదవ్, దేవరోని తండా గ్రామ శాఖ అధ్యక్షులు గోవింద్ నాయక్, బి ఆర్ ఎస్ గుమ్మడవల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పంగ లాలయ్య, జానీగాని తండా మాజీ సర్పంచ్ రమేష్ నాయక్, జహంగీర్, యూత్ అధ్యక్షులు తులసి రామ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం



### కుల సంఘాలలో రాణిస్తూ కులానికి సేవ చేయాలి

దేవరకొండ నీలగిరి వార్త
దేవరకొండ పట్టణ పద్మశాలి సంఘం నూతన సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా నియమితులైన మాకం చంద్రమౌళిని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రిటైర్డ్ ఉద్యోగస్తుల భవనంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కుల సంఘంలో ఎన్నిక కావడం గొప్ప విషయమని తెలిపారు. భవిష్యత్తులో సైతం మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కులానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని కుల సంఘాలలో ఎన్నిక కావడం తోపాటు సమాజంలో మంచి గుర్తింపు గౌరవం దక్కుతాయని అన్నారు. కుల సమాజానికి సేవ చేసేటువంటి అదృష్టం కలగడం గొప్ప విషయం అని తెలిపారు. మాకం చంద్రమౌళి అటు ఆధ్యాత్మిక రాజకీయ బీసీ కుల సంఘాలలో తనదైన ముద్ర వేస్తూ సమాజానికి సమయాన్ని కేటాయిస్తూ సంఘానికి పనిచేస్తూ సమాజంలో మంచి పేరు ప్రతిష్టలను సంపాదించారని కొనియాడారు .చంద్రమౌళి మరిన్ని పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చొల్లేటి భాస్కరాచారి ,కూరెళ్ళ కృష్ణమాచారి ,భాష ,అంకం చంద్రమౌళి, రాములు యాదవ్, మునిని వీరయ్య, సురేష్ ,కోటేష్ ,రఘుపతి, పెద్దన్న ,కోటయ్య, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ పీఠం బిజెపిదే... పొలిటికల్ ఆనలిస్ట్ సిరిమిళ్ళ ప్రేమ్ సాగర్



కూకట్ పల్లి ఫిబ్రవరి 7 నీలగిరి వార్త
దేశ రాజధాని ఢిల్లీలో ఈసారి బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టనున్నదని పొలిటికల్ అనలిస్ట్ సిరిమిళ్ళ ప్రేమ్ సాగర్ అన్నారు. తాను స్వయంగా నిర్వహించిన ఎగ్జిట్ పోల్ సర్వే వెల్లడించారు ఢిల్లీలో 70 స్థానాలు ఉండగా అందులో బీజేపీకి 35 నుండి 40 సీట్లు వస్తాయని ఆప్ కి 20 నుంచి 20 సీట్లు వస్తాయని ఇతరులకు ఐదు సీట్లు వస్తాయని ఆయన స్పష్టం చేశారు. గతంలో కూడా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల సర్వే నిర్వహించిన ప్రేమ్ సాగర్ అతను చెప్పిన విధంగానే రెండు రాష్ట్రాలలో ఫలితాలు వచ్చిన విషయం తెలిసినదే ఇప్పుడు కూడా ఢిల్లీ పీఠం గురించి బిజెపి దే హవా అని చెప్పడం విశేషం ఈనెల 8న ఫలితాలు వెల్లడి కానున్నాయి. పొలిటికల్ అనలిస్ట్ సిరిమిళ్ళ ప్రేమ్ సాగర్ చేసిన సర్వే ఆధారంగా ఫలితాలు రానున్నయా వేచి చూడాల్సిందే.

# యువత వ్యాపార రంగంలో రాణించాలి

### యువత ఆకట్టుకునే విధంగానేటి ఫ్యాషన్ డిజైన్లతో కూడిన దుస్తులు అందుబాటులోకి తేవాలి

### వ్యాపారానికి నమ్మకమే ప్రామాణికం

### యువత అనుకుంటే విజయాలు సాధించవచ్చు

### రెడీమేడ్ వ్యాపారంలో వృద్ధి సాధించాలి

### ఉపాధి కల్పన ద్వారా స్వయం అభివృద్ధి

### జావిద్, జల్లా వెంకటేష్‌కు శుభాకాంక్షలు తెలియజేసి ప్రారంభించిన నల్లగాసు విజయ్



దేవరకొండ నీలగిరి వార్త
యువత వ్యాపార రంగాలలో రాణించి పలువురికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని దేవరకొండ పట్టణ యాదవ సంఘం అధ్యక్షులునల్లగాస్ విజయ్ అన్నారు. శుక్రవారం పట్టణానికి చెందిన జల్లా వెంకటేష్ జావిద్ లు కలిసి దేవరకొండ పట్టణంలోని గాంధీ నగర్ ప్రణయ్ కిరాణం రోడ్డులో నిర్వహించే కింగ్స్ ఫ్యాషన్ హబ్ రెడీమేడ్ డ్రెస్సెస్ దుకాణాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నల్లగాసు విజయ్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా యువత నచ్చే విధంగా ఫ్యాషన్ డిజైన్లతో వచ్చే డ్రెస్ లను దేవరకొండ లాంటి ప్రాంతంలో సరసమైన ధరలతో సరికొత్త డిజైన్లతో వినియోగదారులకు (యువత)కు అందించాలని ఆయన అన్నారు. మంచి ఆలోచనతో ఉపాధి కల్పన ద్వారా స్వయం వృద్ధి జరుగుతుందని తద్వారా తన కాళ్ళ మీద తాను నిలబడి సమాజంలో గౌరవప్రదంగా వ్యాపారాన్ని నిర్వహించుకునే టువంటి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్లా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ అసోషియన్ సమావేశం



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శ్రీరాంనగర్ ,ఏ బి సి బ్లాక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అందరూ సమావేశం అయ్యి ""జేఏసీ గా ఏర్పడడం జరిగినది, ఏ బి సి బ్లాక్లలో వున్నా హాస్టల్స్, రోడ్లమీద పార్కింగ్, చిరు వ్యాపారులు రోడ్డు ఆక్రమించి ట్రాఫిక్కీ ఇబ్బంది కలిగించుట ఇంకా పలు సమస్యల పరిష్కారం కోసం చర్చించడం జరిగింది,అన్ని బ్లాక్లలో 3 అసోసియేషన్ వారు కలిసికట్టుగా పరిష్కారం కోసం కృషి చేయుటకు తీర్మానం చేయడం జరిగిందని అసోషియన్ వారు తెలిపారు.

## యుక్త వయస్సు బాలికల ఆరోగ్య అవగాహన సదస్సు

**ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ చదువులో రాణించాలి**

**గైనకాలజిస్ట్ డాక్టర్ గంపల శిరీష**



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్.

హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల అధ్యాపకుల ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాల ఆవరణలో యుక్త వయసులో బాలికలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యల పట్ల అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గైనకాలజిస్ట్ డాక్టర్ గంపల శిరీష విచ్చేసి యుక్త వయసులో బాలికలకు ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు, ముందస్తు జాగ్రత్తల గురించి చక్కగా వివరించారు. విద్యార్థినులు అడిగిన పలు సందేహాలకు వారికి అర్థమయ్యే విధంగా వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ శిరీష మాట్లాడుతూ బాలికలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ చదువులో రాణించాలని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు జయప్రద మాట్లాడుతూ విద్యార్థులు తమకు ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను వాటి పరిష్కారాలను తెలుసుకోడానికి తమ ఉపాధ్యాయుల సహకారంతో ఉచిత అవగాహన సదస్సును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గైనకాలజిస్ట్ డాక్టర్ గంపల శిరీషకు కార్యక్రమ ఏర్పాటుకు సహకరించిన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శైలజ, ఆర్ విజయ, షబానా, మాధవి, కరుణ,అపర్ణ జీవన,రామనరసమ్మ, కమలమ్మ, విజయలక్ష్మి ,జానీ బేగం,వనజ,పీడీ జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సెక్రెటరీ తోడేటి చంద్రశేఖర్ అండ్ నిఖితల వివాహమహోత్సవానికి హాజరై ఆశీర్వదించిన ఎమ్మార్పీఎస్ అండ్ ఎం.ఎస్.పి.జిల్లానాయకులు



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 7

మునగాల: మునగాల గ్రామపంచాయతీ సెక్రటరీ తోడేటి చంద్రశేఖర్ అండ్ నిఖిత,ల వివాహ మహోత్సవానికి ఎమ్మార్పీఎస్ అండ్ ఎం.ఎస్.పి.జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, పాత కోట్ల నాగరాజుమాదిగ, ఎమ్మార్పీఎస్ %ఐ% ఎం.ఎస్.పి. మండల ఇన్చార్జి లంజపల్లి శ్రీను మాదిగ, సి.ఐ.టి.యు.జిల్లాకమిటీ సభ్యులుబచ్చలకూరి స్వరాజ్యం, లు హాజరై వధూవరులను ఆశీర్వదించారు, తోడేటి నిర్మల,%ఐ% పెంచలయ్య,(రిటైర్డ్ డి.ఎస్.పి) దంపతుల కుమారుడు తోడేటి చంద్రశేఖర్ %ఐ% నిఖిత,ల వివాహము సూర్యాపేట జిల్లాకేంద్రంలో స్థానిక ఎస్.వి. డిగ్రీ కాలేజ్ ఎదురుగా ఉన్న త్రివేణి ఏసీ ఫంక్షన్ హాల్ నందు, నిర్వహించారు, ఈకార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో చట్టాలపై అవగాహనా సదస్సు నిర్వహణ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా వరంగల్ ఈస్ట్ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డా%శ్రీశ్రీ ఎ%.రాధిక గారు, పిల్లలో చట్టాల పట్ల అవగాహన కల్పించటానికై నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా, ముఖ్య వక్త ఐన జువైనల్ జస్టిస్ బోర్డు మెంబెర్ మరియు న్యాయవాది ఐన డా %×శ్రీ ఖ%. గోపికారాణి,డిస్ట్రిక్ట్ వెల్ ఫేర్ ఆఫీస్ జెండర్ కోఆర్డినేటర్ హర్షిత గారు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని పోకసో యాక్ట్, 498ఏ, 394ఏబీసీడీ, వర్క్ ప్లేస్ హర్రాస్మెంట్ మరియు పనిష్మెంట్స్, సైబర్ క్రైమ్, సోషల్ మీడియా దుష్ప్రభావాల గురించి పిల్లల్లో అవగాహనా కల్పిస్తూ 0 %ఫీ×=% గురించి కూడా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## జిహెచ్ ఎంసి అధికారులతో సమావేశం నిర్వహించిన పిఏసి చైర్మన్ గాంధీ



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్ల లో నెలకొన్న పలు సమస్యలు,పెండింగ్ పనులు,చేపట్ట వలసిన పలు అభివృద్ధి పనుల పై జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారుల తోసమీక్షా సమావేశం పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ నిర్వహించారు .ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలకు పరిష్కారాలు మరియు చేపట్టే పలు అభివృద్ధి పనుల తో ,ప్రజల ఇబ్బందులను తీర్చే విదంగా చర్యలు చేపట్టే విధంగా పలు సూచనలు ఇచ్చారు.అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ, అభివృద్ధి కార్యక్రమాల పై సమీక్షా నిర్వహించి చేపట్టవలసిన పనులలో జాప్యం నివారణకు చర్యలు చర్చించనైనది మరియు చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలు అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ, అదే విధంగా ప్రజల సౌకర్యార్థం ప్రథమ ప్రధాన్యతగా పనులు చేపట్టాలని, కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, శంకుస్థాపన చేసిన పనులలో జాప్యం నివారణకు చర్యల పై సమీక్షా సమావేశం జరపడం జరిగినది. రోడ్లు, నాలా నిర్మాణ పనులు, పార్క్ లు ఏవైతే పెండింగ్లో ఉన్నవో వాటిని త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని అదేవిధంగా టెండర్లు పూర్తయిన పనులను వెంటనే పనులు చెప్పట్టాలని చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ఏ ఏసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ అదేశించడం జరిగినది. పనులలో జాప్యాన్ని సహించే ప్రసక్తే లేదని, పనులు తీసుకొని జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూడాలని ,మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, కొత్త ప్రతిపాదనలు తీసుకురావాలని ,శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా పని చేయాలని పి ఏ సి చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది .ఈ సమీక్షా సమావేశం లో జిహెచ్ఎంసి అధికారులు %బాజు% శంకర్ నాయక్, ఈ ఈ దుర్గాప్రసాద్ డి ఈ ఆనంద్, డి ఈ విశాలాక్షి, ఈ ఈ జగదీష్ , ఏ ఈ రషీద్,ఎ ఏ ఈ భాస్కర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి దేవాలయంలో పూజలు

**పందిరి గుండు తండాలో శనివారం**

**మొదలు ఆదివారం వరకు ప్రత్యేక పూజలు**

**9 రోజులు జరిగిన దేవాలయంలో పూజలు**

**ఇస్లావత్ గన్యా బావోజి ఆధ్వర్యంలో పూజలు**



నేరడుగోమ్ము దేవరకొండ నీలగిరి వార్త

నేరేడుగోమ్ము మండలంలోని పందిరి గుండు తండాలో శనివారం నుండి ఆదివారం వరకు శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించనున్నట్లు ఇస్లావత్ గన్యా బాబూజీ తెలిపారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం దేవాలయాల్లో స్వామివారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించి నైవేద్యాన్ని సమర్పిస్తామని తెలిపారు. శనివారంతో మొదలై ఆదివారం పెద్ద ఎత్తున స్వామి వారికి గ్రామ తండాలోని 12 కుటుంబాలు 300 మంది యాటలు పోసుకొని సంబరాలను నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం స్వామివారి భక్తితో భజనలను కీర్తనలు డాన్ నృత్యాలను చేస్తామని వారు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఇదే తరహాలో మాఘ మాసంలో నిర్వహించేటువంటి కార్యక్రమంలో గ్రామీణ చుట్టుపక్కల గ్రామాల నుండి హైదరాబాద్ ప్రాంతం నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరవుతారని తెలిపారు. తండావాసులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఘనంగా రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు

**బిడ్డల అర్ధాకలితో ఉంచుతూ ఉన్నత**

**చదువులకు త్యాగంచేసిన జీవితం**

**రమాబాయి గారిది**

**ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి**

**పాతకోట్ల నాగరాజు మాదిగ**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 7

మునగాల: మునగాలమండల పరిధిలోని కలకోవ గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు గద్దల అశోక్ మాదిగ అధ్యక్షతన,ఈకార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ హాజరై చిత్రపటానికి పూలమాలవేసి మాట్లాడుతూ,ఫిబ్రవరి 7, 1898మాతా రమాబాయి బాబాసాహేబ్ డా. అంబేద్కర్ భార్యగా కేవలం కొందరికే తెలుసు. తెలిసిన వారు కూడా కేవలం ఆ రెండు , మూడు కులాల వారే. ఒక మహోన్నత వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దిన మహోపాధ్యాయురాలు. చదువుకోక పోయిన విద్య యొక్క విలువను ఔపాసన చేసిన మహిళ. చేపలు అమ్ముకునే భీకూ ధోత్రే, రుక్మిణిలకు దపోలి, రత్నగిరి– మహా రాష్ట్ర లో పుట్టింది. ఏప్రిల్ 4, 1906లో డా.అంబేద్కర్తో వివాహం జరిగింది. అప్పుడు ఆమెకు 9 ఏళ్లు, బాబాసాహెబ్ కు 15 .ముంబాయి, బైకులా కూరగాయల మార్కెట్లో వీరి వివాహం జరిగింది. ఆమె డా. అంబేద్కర్ను "సాహెబ్" అని, అతడు ఆమెను ఆప్యాయంగా "రాము"అని పిలిచేవాడు. అన్నారు, బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాతంగి ఏసుబాబు మాట్లాడుతూ, ముగ్గురూ చిన్న వయసులోనే చనిపోవడానికి ప్రధానకారణం– పేదరికం, ఆకలి, అనారోగ్యం. డా. అంబేద్కర్ ఉన్నత విద్యను అభ్యసించి భారత్ తిరిగి వచ్చిన తరు



వాతే వారి ఆర్థిక పరిస్థితి కుదుటపడింది. ఆమె అనారోగ్యంతో సతమతమౌతున్నా డా.అంబేద్కర్ దాదాపు 10 సం. ఆమెను చూసే తీరిక లేనంత పని, అంతా తన అణగారిన ప్రజల కోసం. వారిని మేల్కొలపడం కోసం. దేశం కోసం .. ఆమెను నిర్లక్ష్యం చేయకతప్పలేదు . చనిపోయే ముందు సుమారు 6 నెలలు ఆమె మంచం మీదే గడిపింది. చనిపోయిన ముందు రోజు ఓదార్చే ప్రయత్నం చేసారు.

బిడ్డలను అర్ధాకలి ఉంచుతూ ,ఆమె ఆకలి పడుతున్న రాత్రులు లెక్కలేనన్ని ఉన్నాయి. బిడ్డలు ఒక్కొక్కరూ అనారోగ్యంతో, పౌష్టికాహారం లోపంతో ప్రాణాలు కోల్పోతున్నా, ఆమె కష్టపడి సంపాదించిన సొమ్మును డా. అంబేద్కర్ కు పంపుతూ అతడి ఆశయ సాధనకు ఆటంకం రాకుండా చూసుకోవడం లోనే ఆమె త్యాగం ఉంది.

సాహచర్యానికి నిలు నెత్తి నిదర్శనం రమాబాయి. కలిసి ఉండ లేకపోయినా కలిసి కట్టుగా దేశాన్ని ముందుకు నడిపించిడంలో ఇద్దరిదీ ఒకే రకమైన పాత్ర. అతడి వెనుక ఉన్న ఏకైక అండ ఆమె. డా. అంబేద్కర్ ఏమి సాధించాలని పట్టుదలతో అన్ని త్యాగాలు చేసారో,అన్ని త్యాగాలకూ ఆమె సమిధి గా ఆహుతి అయింది, అతడి త్యాగ ఫలితాలకు సహకరించింది.కలకాలం గుర్తుండిపోయే వ్యక్తిత్వం. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బెల్లంకొండ చిన్న వెంకన్న, పాతకోట్ల నరేష్, ఎమ్మార్పీఎస్ గ్రామశాఖకార్యదర్శి మునగలేటి నగేష్, పాతకోట్ల సురేష్,పాతకోట్ల వికాస్, కుడుముల గణేష్, బచ్చలకూరి సత్యం, ఉప్పరి వంశీ, సురపల్లి సత్యం, గద్దల మహేష్, చెవుల సమీన్, ఇరుగు పవన్, తదితరులు పాల్గొన్నారు.



## రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం నందు తృతీయ వార్షికోత్సవ వేడుకలు

నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:

స్థానిక కొండమల్లేపల్లి పట్టణంలోని దేవరకొండ రోడ్డు నందు గల వెంకటేశ్వర నగర్ నందు కొలువైన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం తృతీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడతాయని ఆలయ కమిటీ సభ్యులు ధనిష్ట తెలిపారు. ఈనెల 9, 10 తేదీలలో ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయని తెలిపారు. కావున భక్తులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని కోరారు.

## ఇంటిపన్నులు, నల్లా బిల్లులు, లైసెన్స్ ఫీజులు వెంటనే చెల్లించాలి

**నల్లా డిస్ కనక్షన్,ఇల్లు జప్తు కాకుండా చూసుకోండి ...!!**

**మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్**



నీలగిరి వార్త, సూర్యాపేట:–

సూర్యాపేట మున్సిపాలిటీ కి చెల్లించ వలసిన ఇంటిపన్నులు,నల్లా బిల్లులు, ట్రేడ్ లైసెన్స్ లు బకాయి గల వాటిని వెంటనే చెల్లించి నల్లా డిస్ కనక్షన్ కాకుండా మరియు ఇళ్ళు జప్తు కాకుండా చూసుకో వలసినదిగా మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ తెలిపారు.. శుక్రవారం నాడు ఆయన మాట్లాడుతూ పట్టణంలో పన్ను బకాయిల వసూలు నిమిత్తము ప్రేత్యేక టీం లను వేయడం జరిగింది అన్నారు... ఇట్టి టీం లు మొండి బకాయి దారుల ఇండ్లకు వెళ్లి ట్యాక్స్ వసూలు చేయడం తో పాటు బకాయి చెల్లించనిచో మున్సిపల్ చట్టం ప్రకారం జప్తు నోటీసులు జారీ చేసి ఇంటిని జప్తు చేస్తామని చెప్పారు. మరియు అట్టి ఇంటి నల్లాను శాశ్వతంగా తొలిగించడం జరుగునని అన్నారు..

## బీరన్న దేవాలయంనకు భూమి పూజ

**పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**



పరకాల నీలగిరి వార్త.

శుక్రవారం గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ మొగిలిచర్ల గ్రామంలో నిర్వహించిన బీరన్న దేవాలయంనకు భూమి పూజ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. దేవాలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.బీరన్న స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని కోరారు.

## పదవీ విరమణ చేసిన హోంగార్డ్‌ను సత్కరించిన సిపి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సుధీర్ఘ కాలం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో హోంగార్డ్ విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన హోం గార్డ్ సుదర్శన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ శుక్రవారం సీపీ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. భవిష్యత్ లో ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని సిపి పదవి విరమణ చేసిన హోం గార్డ్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ సురేష్ కుమార్, ఏసీపీ నాగయ్య, ఆర్. ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శుక్రవారం వివాహ మహోత్సవ భాగంగా. తుంగ నరసింహం గారి కుమార్తె వివాహంలో పాల్గొని నూతన..దంపతులను ఆశీర్వదించిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ . రాజనాల శ్రీహరి.

# గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ఏర్పాటుకు రైతులు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూ సేకరణ పై రైతుల ఎలాంటి అపోహలు చెందవద్దని, మెరుగైన పరిహారం అందించే విధంగా కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి గ్రీన్ ఫిల్డ్ ఎక్స్ప్రెస్ హైవే ఏర్పాట్లు భూసేకరణకై గీసుగొండ మండలం ఉకల్, మచ్చాపూర్, గ్రామాలకు చెందిన రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దేశాభివృద్ధికి రహదారులు చాలా అవసరమని, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ఏర్పాటుకు రైతులు తమ భూములను అందించి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసిల్దార్ రియాజుద్దీన్, జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ దివ్య, టీం లీడర్ సంపత్ కుమార్, పర్యవేక్షకులు శ్రీకాంత్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజికవేత్త, చెట్టిపల్లి దేవిక జన్మదిన వేడుకలు

**వృద్ధాశ్రమంలో అన్నదానం**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నగరంలోని వడ్డేపల్లి ప్రాంతానికి చెందిన ప్రముఖ సామాజిక వేత్త, చక్రి ఫౌండేషన్ చైర్మన్, జాతీయ అవార్డ్ గ్రహీత చెట్టిపల్లి దేవిక జన్మదిన వేడుకలు శుక్రవారం నగరంలో ఘనంగా జరిగాయి. జన్మదినం సంధర్బంగా చక్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హన్మకొండలోని సహృదయ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవిక స్వయంగా వృద్ధులకు భోజనం అందించి పండ్లు పంపిణీ చేశారు. వృద్ధాశ్రమంలో జాబిమాదిన వేడుకలు చేయడం ఆనందంగా ఉందని దేవిక ఈ సంధర్బంగా తెలిపారు. అంతకుముందే ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి బాటసారులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో ని విద్యార్థులకు ఉచితంగా నోటీడబుక్స్ పెన్నులు అందించారు లయన్స్ క్లబ్ లో కీలక పాత్ర పోషిస్తూ సామాజిక కార్యక్రమాలు చేస్తున్న దేవిక జన్మదినం సంధర్బంగా పలువురు నాయకులు, అధికారులు, సామాజిక కార్యకర్తలు అభిమానులు దేవికకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో మౌనిక, అభ్యుదయ్ కృష్ణ, లయన్స్ క్లబ్ బాధ్యులు పద్మజ, వాణిశ్రీ, రాఖీ, విజయలక్ష్మి, స్వప్న, రమేష్, కీర్తి సురేష్, మల్లారెడ్డి, యకూభి, పాల్గొన్నారు.

# నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న పంచాయితీ మల్టీపర్పస్ వర్కర్లకి సంపూర్ణ మద్దతు తెలిపిన మాల మహానాడు అధ్యక్షులు పూలరవీందర్




భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

ఈరోజు కొత్తగూడెం నియోజకవర్గం లోని లక్ష్మీదేవి పల్లి మండలం లో పంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె కు సంపూర్ణ మద్దతు తెలిపి వారిని ఉద్దేశిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు పూల రవీందర్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం రెండు భాగస్వామ్యంగా వారి యొక్క జీతభత్యాలు ఆధారపడి ఉంటాయి కావున వారు చేసే కష్టానికి జీతాన్ని పెంచాల్సింది పోయి వారి జీవితాన్ని కుదించి ₹9,500 గా చేయడం చాలా దారుణం అని వారి కష్టానికి ఎంత జీతం ఇచ్చిన తక్కువ అని నరేంద్ర మోడీ పంచాయతీ కార్మికుల కాళ్లు కడిగి నెత్తిన పోసుకుంటూ వారికి ఏదో వెలగబడుతున్నట్టు ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్పితే వారు పొట్ట నింపిన పాపాన పోలే మరి ఇదే నా వికసిత్ భారత అంటే అని అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం పేదల బడుగు బలహీన వర్గాల పొట్ట కొట్టడమేనా ఇందిరమ్మ రాజ్యం అంటే అని ప్రశ్నిస్తూ గత ప్రభుత్వాలు ఈ బడుగు బలహీన వర్గాలను నిర్లక్ష్యం చేయడం వలనే వారు ఇప్పుడు ఎక్కడ కూర్చున్నారో గుర్తుంచుకొని ఒళ్ళు దగ్గర పెట్టుకొని పేద ప్రజలకు అండగా ఉండాలి తప్పితే పేద ప్రజల పొట్ట కొడితే గత ప్రభుత్వాలకు పట్టిన గతే మీకు పడుతుందని హెచ్చరించడం జరిగింది. ఇప్పటికైనా కళ్ళు తెరుచుకుని వారి యొక్క జీతాలు పెంచి వారికి న్యాయం చేయాలని లేదంటే రానున్న కాలంలో వారు చేసే ఉద్యమంలో మాల మహానాడు కూడా సంపూర్ణ మద్దతు వారికి తెలిపి వారితో పాటు కలిసి పోరాటం చేస్తుందని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రమేష్, శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్ లగడపాటి. రమేష్, మాజీ వార్డ్ నెంబర్ కొప్పురి. నవతన్,టిఆర్ఎస్ నాయకులు పెచ్చుట. శ్రీకాంత్ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# నగరంలో భూగర్భ నీటి వనరుల స్థాయి గుర్తించండి

**కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్ అడిషనల్ సెక్రటరీ తారా**

**ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ.**

**క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్న కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నగరంలో భూగర్భ నీటి వనరుల స్థాయి గుర్తించాలని కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్ (ఏం ఓ హెచ్ యు ఏ) అడిషనల్ సెక్రటరీ తారా అన్నారు.శుక్రవారం కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్ (ఏం ఓ హెచ్ యు ఏ) ఆధ్వర్యం లో ఢిల్లీ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు.ఈ సందర్భం గా అడిషనల్ సెక్రటరీ మాట్లాడుతూ గృహనిర్మాణ,పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఏం ఓ హెచ్ యు ఏ), కేంద్ర ప్రభుత్వ నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ ఆర్ ఎస్ సి)/ ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) సంయుక్త సహకారంతో దేశం లో 10 ఎంపిక చేసిన నగరాలైన విజయనగరం, భువనేశ్వర్ ఇటా నగర్, బుర్ద్వాన్ కోర్బా, భోపాల్, వరంగల్, ఉన్నావ్, మైసూరు నాగ్పూర్ పట్టణాల్లో అమృత్ 2.0 కింద అక్విఫెర్ సస్టైనబిలిటీ మేనేజ్మెంట్ సిస్టమ్ (ఏ ఎస్ ఎం ఎస్) యొక్క మొదటి దశ ని ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందని, నగరం యొక్క ఆధారిత శాస్త్రీయ డేటాబేస్ చొరవ తో అమృత్ నగరాల్లోని పట్టణ, పెరి-అర్బన్ ప్రాంతాల కోసం అంతరిక్ష-ఆధారిత శాస్త్రీయ డేటాబేస్ను ఏర్పాటు చేయడం జరిగిందని. సమర్థవంతమైన ప్రణాళిక ద్వారా పట్టణ జలాశయాలను సమర్థవంతంగా నిర్వహించడానికి తగిన చర్యలను చేపట్టడం, అమలు చేయడం కోసం నిర్ణయాలు తీసుకోవాలని బల్దియా పబ్లిక్ హెల్త్ కు చెందిన ఇంజనీర్లు అర్బన్ ప్లానర్ల ద్వారా పోర్టల్ ను విస్తృతంగా ఉపయోగించి సమాచారాన్ని నమోదు చేయాలని మంత్రిత్వ శాఖ సూచించడం జరుగుతుందని అన్నారు. ఏం ఓ హెచ్ యు ఏ / ఎన్ ఆర్ ఎస్ సి లు ఎంపిక చేసిన 10 నగరాల కోసం కరపత్రాలను రూపొందించిందని ఇందుకోసం ఆయా నగరాల్లో వెంటనే అవసరమయ్యే భూగర్భ రీఛార్జ్ పాయింట్లను గుర్తించాలని, ఇందుకు సంబంధించిన మ్యాప్ లను సిద్ధం చేసుకోవాలని, త్వరలో అమృత్ 2.0 యొక్క షాలో అక్విఫర్ మేనేజ్మెంట్ ప్రోగ్రామ్ కింద గ్రౌండ్ బ్రేకింగ్ నిర్వహించబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ ఈ లు రవికుమార్ సంతోష్ బాబు డి ఈ లు రంగా రావు రాజ్ కుమార్ కార్తీక్ రెడ్డి పబ్లిక్ హెల్త్ అధికారులు పాల్గొన్నారు.

# హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన అగ్రి షోలో పాల్గొన్న మంత్రి తుమ్మల

**అన్ని జిల్లా కేంద్రాలలో సీజన్ ఆరంభములో అగ్రి షోల నిర్వహణకు మంత్రి ఆదేశాలు**

**-వ్యవసాయ, ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ విభాగాలను కలిపి రైతులకు సేవలు త్వరితగతిన అందేలా చర్యలు**





ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 7

– లో గిరిజన రైతులకు ప్రయోజనం చేకూరే విధంగా పనిచేయాలని అధికారులకు ఆదేశాలు.రైతాంగాన్ని, వ్యవసాయ పరిశ్రమను, మరియు నూతన సాంకేతికతలను ఒకే వేదికపైకి తెచ్చేవిధంగా ఏర్పాటు చేసిన కిసాన్ అగ్రి షో కార్యక్రమ నిర్వహకులను మంత్రి తుమ్మల అభినందించారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రాష్ట్ర రైతుల అభివృద్ధి కోసం అనేక రకాల సబ్సిడీలను, అనేక విధానాలను, మరెన్నో అవకాశాలను అందిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల తెలి యజేశారు. ముఖ్యంగా వ్యవసాయ యాంత్రీకరణ, సన్న ధాన్యానికి బోనస్, రుణమాఫీ, రైతు భరోసా, నిరంతర శిక్షణ కార్యక్రమాలు వంటివి నిర్వహిస్తు, దాదాపు 40,000 కోట్ల నిధులను రైతులకు నేరుగా చెల్లించామని వెల్లడించారు. వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు, ఆదాయాన్ని పెంపొందించేందుకు వ్యవసాయ రంగంలో నూతన సాంకేతికతలు మరియు వినూత్న ఆవిష్కరణలు ఎంతో అవసరమని మంత్రి అభిప్రాయపడ్డారు. అదేవిధంగా తమ ప్రభుత్వం కూడా వ్యవసాయరంగంలో నూతన సాంకేతికతను పరిచయం చేయాలనే ఆలోచనతో పనిచేస్తుందని, దానికనుగుణంగానే సబ్సిడీలపై నూతన యంత్రాలను అందిస్తున్నామని తెలియజేశారు. అలాగే వ్యవసాయరంగంలో డ్రోన్ల, రోబోల ఉపయోగాలను పెంచడానికి కృషి చేస్తున్నామని, అందుకోసం ఇలాంటి కిసాన్ అగ్రి షో కార్యక్రమం ఎంతగానో ఉపయో గపడు తుందని అభిప్రాయపడ్డారు. వ్యవసాయ, ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ విభాగాలను కలిపి రైతులకు సేవలు త్వరితగతిన అందేలా చర్యలను తీసుకోవాలని, లో గిరిజన రైతులకు ప్రయోజనం చేకూరే విధంగా పనిచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సెక్రటరీ శ్రీ రఘునందన్ రావు గారు, వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ గోపి గారు మరియు కిసాన్ అగ్రి షో నిర్వాహకులు, అధికారులు, వివిధ జిల్లాల నుండి వచ్చిన అధికారులు పాల్గొన్నారు.

# పశుసఖి అభివృద్ధి కార్యక్రమం గురించి ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్‌కి వివరణ

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త



ఐటిసి బంగారు భవిష్యత్ ప్రోగ్రాం ద్వారా జరుగుచున్న పశుసఖి అభివృద్ధి కార్యక్రమం గురించి ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ భద్రాచలం (పిఓ ) ని ఈ రోజు కలవడము జరిగినది. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ మరియు గిరిజన గ్రామాల నుండి 100 మంది మహిళలకు రెండు సార్లు గొర్రెలు, మేకలలో వచ్చే వ్యాధులకు వాక్సినేషన్, డేవార్మింగ్, నట్టల నివారణ మందులపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో గొర్రెలు మరియు మేకలలో సీజనల్ వ్యాధులను నివారించడం, టీకాలు వేయడం, ప్రథమ చికిత్స చేయడం మొదలైన వాటిపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమం జీవాల మరణాలను తగ్గించడమే కాకుండా, శిక్షణ పొందిన పశుసఖిలకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తోంది.

పశుసఖిలు, ఐటిసి బంగారు భవిష్యత్ కార్యక్రమం ద్వారా శిక్షణ పొందిన తమకు వ్యాధుల ప్రారంభ లక్షణాలను గుర్తించడంలో, ప్రథమ చికిత్స చేయడంలో మరియు సకాలంలో పశువైద్య అధికారులతో సమన్వయం చేయడంలో ఎంతగానో సహాయపడిందని వివరించారు. అంతేకాకుండా, పశుపోషక రైతులకు సరైన గొర్రెలు, మేకలకు ఆహారం, పరిశుభ్రత, మరియు సకాలంలో టీకాలు వేయించడం వంటి అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ వారి కృషిని ప్రశంసిస్తూ, రోగ నివారణ మరియు పశు యాజమాన్య పద్ధతుల నిర్వహణలో రైతులకు అవగాహన ఇవ్వడంలో తమ పని కొనసాగించమని ప్రోత్సహించారు. ప్రతి పశుసఖి స్వయం ఉపాధి కోసం ప్రయత్నిస్తూ, పశువైద్య శిబిరాలు మరియు అవగాహన కార్యక్రమాలలో సక్రియంగా పాల్గొనాలని హితవు ఇచ్చారు.ఈ సమావేశంలో ఐటీసీ పి.ఎస్.పి.డి. సీనియర్ మేనేజర్ చంగల్ రావు, ఐటిసి బంగారు భవిష్యత్ తెలంగాణ రాష్ట్ర ప్రోగ్రాం మేనేజర్ శ్రీ జయప్రకాశ్, ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ గీతా ప్రవల్లిక, ఎన్.జి.ఓ బృందం సభ్యులు సదయ్య, అజయ్, మరియు 17 మంది పశు సఖిలు, తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన బజారు హమాలీల పోరాటం...

**సిఐటియు పోరాటంతో 25 శాతం పెరిగిన కూలి రేట్లు....**

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త



కార్మిక జెండా అండతో మరోసారి కార్మికులు విజయం సాధించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తమ కూలి రేట్లు పెంచాలని సిఐటియు ఆధ్వర్యంలో రెండు రోజులపాటు సమ్మె బాట పట్టిన బజారు హమాలీలు విజయం సాధించి ప్రస్తుత కూలి పై 25% రేట్లను సాధించుకున్నారు. భద్రాచలం పట్టణంలోని బజారు హమాలీలు రెండు రోజుల పాటు సమ్మె బాటపట్టగా శుక్రవారం సిఐటియు నాయకత్వంలో వర్తక సంఘం చర్చలు జరిపి ప్రస్తుత రేట్లపై 25 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకుంది ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ ఎం బి నర్సారెడ్డి మాట్లాడుతూ కార్మికుల కష్టాలను అర్థం చేసుకున్న వర్తక సంఘం వ్యాపారులు సానుకూల వాతావరణంలో చర్చలు జరిపి కూలి రేట్లు పెంచడం అభినందనీయమని అన్నారు. గతంలో చేసుకున్న అగ్రిమెంటు గడువు పూర్తి కావడంతో చాంబర్ ఆఫ్ కామర్స్ కి నోటీస్ ఇచ్చి రేట్ల కోసం కార్మికుల సమ్మె బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్పష్టం చేశారు. రోజురోజుకి పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరల అనుగుణంగా కూలీ రేట్లు లేకపోవడంతో కార్మికులు పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని కూలితో పూట గడవని కార్మికులు అనారోగ్య బారిన పడితే ఆదుకునే వారే ఉండటం లేదని అన్నారు. బజారు హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని అనేక దఫాలుగా పోరాటాలు నిర్వహించిన ప్రభుత్వాలు స్పందించడం లేదని విమర్శించారు. వెంటనే కార్మిక శాఖ అధికారులు స్పందించి బజారు హమాలీలకు ఇన్సూరెన్స్ సౌకర్యంతో పాటు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులను ఆదుకోవాలని కోరారు. హమాలీ కార్మికుల పట్ల వర్తక సంఘం వ్యాపారులు కూడా సానుకూలంగా ఉండాలని కార్మికుల బాధలు కష్టాలను అర్థం చేసుకోవాలని కోరారు. ఈ చర్చలలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కొలగని బ్రహ్మాచారి సిఐటియు నాయకులు బండారు శరత్ బాబు, నేకరికంటి నాగరాజు, చాంబర్ ఆఫ్ కామర్స్ బాధ్యులు సోమశేఖర్, దేవి ప్రసాద్, కంభంపాటి సురేష్, బచ్చు శ్రీనివాస్, చారు గుండ్ల శ్రీనివాస్, రేపు ఆకుల శ్రీను, కార్మికులు అంబటి అర్జున్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ఏర్పాటుకు రైతులు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూ సేకరణ పై రైతుల ఎలాంటి అపోహలు చెందవద్దని, మెరుగైన పరిహారం అందించే విధంగా కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి గ్రీన్ ఫిల్డ్ ఎక్స్ప్రెస్ హైవే ఏర్పాట్లు భూసేకరణకై గీసుగొండ మండలం ఉకల్, మచ్చాపూర్, గ్రామాలకు చెందిన రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దేశాభివృద్ధికి రహదారులు చాలా అవసరమని, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ఏర్పాటుకు రైతులు తమ భూములను అందించి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసిల్దార్ రియాజుద్దీన్, జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ దివ్య, టీం లీడర్ సంపత్ కుమార్, పర్యవేక్షకులు శ్రీకాంత్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 7

ఖమ్మం జిల్లా టిఎన్జీవోస్ అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు ను సన్మానించిన తెలంగాణ నర్సింగ్ అసోసియేషన్,ఖమ్మం జిల్లా నాయకులు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు సుశీల కార్యదర్శి %ఎ.జ%. సుబ్బమ్మ మరియు బి స్వరూప రాణి, %=% .సామ్రాజ్యలక్ష్మి, వై విజయశ్రీ ,మెహ్రున్నిసా, జీ .శారద , ఎస్కే బీజాన్బి సిహెచ్, అనిత ఎన్ .ఉమా టి ,రాధిక ఎన్.అరుణ, బి ,గౌతమి ఆర్ ,రజిత %ం%.అనురాధ ఏ .గౌతమి జీ. శ్రీలత ఎం .స్వరాజ్యం ,ఏం.మల్లీశ్వరి, ముఖీడ్, కరణ్ సింగ్, రవికుమార్, శ్రీకాంత్,చంద్రశేఖర్, రాజు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు దుస్తుల పంపిణీ



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ చర్ల మండలం లోని పూజారి గూడెం, లెనిన్ కాలనీ, సింగాసముద్రం గ్రామాల్లోని జి.యస్.యస్ డే కేర్ సెంటర్లోని 130 మంది నిరు పేద విద్యార్థులకు నూతన వస్త్రాలు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ నీలి ప్రకాష్, చర్ల ఎస్ ఐ కేశవ్‌లు పాల్గొన్నారు.వారి చేతుల మీదుగా విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా డాక్టర్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు కొత్త బట్టలు పంపిణీ చేయడం చాలా సంతోషకరమని ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి సంస్థ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు . మారుమూల గిరిజన గ్రామాలలో పేద పిల్లలకు సహాయం చేయడానికి ఇటువంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని సంస్థ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో చైల్డ్ కేర్ సెంటర్ ఇంఛార్జిలు పూజారి రాజేశ్వరి, లక్ష్మి నారాయణ, సంస్థ ప్రతినిధులు మురళీ కృష్ణరెడ్డి , సతీష్ డే కేర్ సెంటర్ సిబ్బంది, సీనియర్ జర్నలిస్టు దొడ్డా ప్రభుదాస్, రిటైర్డ్ టీచర్ కొంగూరు. నర్సింహారావు గ్రామస్తులు పలువురు పాల్గున్నారు.

ఇటీవల గౌరవ డాక్టరేట్ పొందిన నీలి ప్రకాష్ ను సంస్థ ప్రతినిధులు శాలువా కప్పి సన్మానించారు.

## కనకదుర్గమ్మ తల్లి దేవస్థానం అధ్యక్షురాలుని ఘనంగా సన్మానించిన పట్టణ ప్రముఖులు ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలం ఆర్టీసీ ఇన్ గేట్ వద్ద వేంచేసి ఉన్న దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయానికి అధ్యక్షురాలుగా ఎన్నికైన సందర్భంగా వారిని ఘనంగా శాల్వాతో సన్మానించిన గాదె మాధవరెడ్డి వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని వచ్చే మహాశివరాత్రి కార్యక్రమాలు చాలా చక్కగా నిర్వహించే విధంగా చేయాలని అలాగే పదవీకాలంలో భక్తులకి సౌకర్యవంతంగా దర్శనం జరగాలని అదేవిధంగా ఆలయ అభివృద్ధిలో ముందుండాలని ఇటువంటి అవకాశం రావడం చాలా అదృష్టం అని అవకాశాన్ని సద్వినియోగ పరిచే విధంగా భక్తులకి ఉండాలని ఆకాంక్షించారు మాధవరెడ్డి ఈ కార్యక్రమానికి ఆలయ ప్రధాన అర్చకులు శివకోటి విశ్వనాధ శర్మ.. మణి కంఠ సాయి.. శ్రీను. అటెండర్ రమణ.. శారద.. లక్ష్మమ్మ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

### ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసి కార్పొరేట్ సంస్థలకు రెడ్ కార్పెట్ వేస్తున్న పాలకులపై ఉద్యమించాలి

### ఏఐవైఎఫ్ అశ్వాపురం మండలం నాయకులు, రెడ్డిబోయిన వెంకన్న

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

:అశ్వాపురం మండలం, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనదని, ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసి కార్పొరేట్ సంస్థలకు రెడ్ కార్పెట్ వేస్తున్న పాలకులపై ఉద్యమించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్)రెడ్డిబోయిన వెంకన్న అన్నారు. ఏఐవైఎఫ్ అశ్వాపురం మండలం సమా వేశంలో లంకల శ్రవణ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ అశ్వాపురం మండలం నాయకులు, రెడ్డిబోయిన వెంకన్నలి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో హామీలు ఇవ్వడం ఆ తరువాత ,ఆ హామీల అమలును మర్చిపోవడం




నీచ స్వార్థ రాజకీయాలకు తార్కాణమని వారు అన్నారు. ఇటీవల కేంద్ర సహా మంత్రి నిర్మలాసీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఉపాధి కల్పన కోసం నిర్దిష్టమైన చర్యలు ప్రతిపాదించలేదని, విద్య, వైద్యం, ఉద్యోగకల్పన రంగంలో ప్రతిపాదనలన్నీ డొల్లగానే ఉన్నాయని, ఉద్యోగకల్పనా రంగం ఉద్యోగాలులేని రంగంగా మారిందని వాపోయారు. మోదీ ప్రభుత్వ తొలి పదేళ్లకాలంలో ఉద్యోగాల కల్పనే లేదని అన్నారు. మోదీ ప్రభుత్వకాలంలో వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఆర్థిక మంత్రి నానాతంటాలు పడ్డారని ఆరోపించారు. సమ్మిళిత అభివృద్ధి, యువత సాధికారత, ఆర్థికరంగ వృద్ధి, పచ్చదనం వృద్ధి అవకాశాలను అపారంగా వినియోగించుకోవడం, మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబడులు లాంటివి ప్రతిపాదించారని అన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రధానంగా నిరుద్యోగులకు అన్యాయం చేశారనే గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించారనే అంశాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మర్చిపోవద్దని వారు హితవు పలికారు. నిరుద్యోగులు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పొందే వరకు నిరుద్యోగ భృతి 3116 రూపాయల హామీని తక్షణమే అమలు పరచాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా గ్రామీణ, జిల్లా స్థాయి నుండే యువజన సాధికారత కోసం నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి సన్నద్ధత చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ అశ్వాపురం మండలం నాయకులు, లంకల శ్రవణ్, మహేందర్, ఎండీ. నయూమ్, సాయి కుమార్, శేఖర్ రెడ్డి, శేఖర్,నరేష్, నరేష్,అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## చర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

ఈరోజు చర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో .. చర్ల మండలం కుదునూరు గ్రామపంచాయతీ పరిధిలోని కుదునూరు,వీరాపురం గ్రామాల నుండి వివిధ పార్టీలకు చెందిన..సిద్ధి జ్ఞానరాజు,భాస్కరరావు,కొప్పుల తానేలు,కాలమా వీర్రాజు, బొజ్జ పాండు,చిన్న దేవ, మడివి జోగా, మసకి గంగ, పోడియం మోర,వాగ్ర,ముద్ద,మడకం ఇడ్మ, కోవాసి బుద్ర ,లను.. భద్రాచలం నియోజకవర్గం టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ . కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరందరూ.. ఇందిరమ్మ రాజ్యం, ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే పేదలందరికీ న్యాయం జరుగుతుందని ఈరోజు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిలకమర్రి మురళి,జిల్లా ఎస్టి సెల్ ఉపాధ్యక్షులు సోడె చలపతి, మహిళా అధ్యక్షురాలు పద్మ, కిసాన్ సెల్ అధ్యక్షులు ఇందల బుచ్చిబాబు,సీనియర్ నాయకులు ఇర్ప శ్రీనివాస్,మైపా జోగారావు,మేడి రమేష్, ఆవుల శ్రీనివాసరావు, అలవాల సతీష్,యూత్ కాంగ్రెస్ నాయకులు గడిదేసి విద్యాసాగర్,యలగొండ రాకేష్ బట్ట బాలకృష్ణ,చంటి,భాస్కర్, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## హెల్ప్ ఏజ్ ఇండియా వారి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన శిబిరము

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

ఈరోజు భద్రాచలంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ వారి కార్యాలయంలో హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో వయోవృద్ధులకు సైబర్ నేరాలు మరియు నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వృద్ధుల యొక్క సైబర్ నేరాలు మరియు వాటి రకాలు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండటానికి చర్యలు, ఆన్‌లైన్ భద్రత కోసం ఉత్తమ పద్ధతులు, ఆర్థిక భద్రత, ఆన్లైన్ మోసాలు, డిజిటల్ అరెస్టు మరియు ఆన్లైన్లో మోసానికి గురి అయితే వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930కి ఎలా ఫిర్యాదు చేయాలి అనే అంశాలపై హెల్ప్ ఏజ్ ఇండియా నుంచి వచ్చిన శ్యామ్ కుమార్ రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రొజెక్టర్ ద్వారా వివరించారు.

ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ %ఆ% రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం శాఖ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ వారు నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం వయోవృద్ధులకి ఎంతో ఉపయోగకరం అని అలాగే భద్రాచలం పట్టణంలో ఈ మధ్య జరుగుతున్న సైబర్ నేరాలు డిజిటల్ అరెస్ట్ గురించి సభ్యులకి తెలియజేశారు. అలాగే ఇలాంటి కార్యక్రమా లని వృద్ధులకు ఇంకా నిర్వహించాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కేఎస్ ఎల్ వి





ప్రసాద్, కోశాధికారి డి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు సుబ్బయ్య చౌదరి, మాదిరెడ్డి రామ్మోహనరావు,జిల్లా గౌరవాధ్యక్షులు ఎంవిఎస్ఎస్ నారాయణ,ముత్తయ్య, పంపన సత్యనారాయణ, వీరభద్రరావు, ఐలయ్య, అక్కయ్య,దుర్గాప్రసాద్,విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, బద్రీనాథ్,అత్యధిక సంఖ్యలో పెన్షనర్లు సీనియర్ సిటిజన్స్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.మరియు ఈ కార్యక్రమంలో తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కొత్తగూడెం అధ్యక్షులు కోళ్ల నాగేశ్వరరావు, అల్లాడి వెంకటేశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

బంధు వెంకటేశ్వరరావు అధ్యక్షులు కె ఎస్ ఎల్ వి ప్రసాద్ ప్రధాన కార్యదర్శి. డి కృష్ణమూర్తి కోశాధికారి ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్.

## పెన్షనర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన విశ్రాంత ఉద్యోగులు సంఘం




భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలం రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ సభ్యులు పెన్షనర్స్ కు సంబందించి నెలవారీ భత్యం రావటానికి విశేష కృషి సల్పి ప్రభుత్వాలను ఒప్పించి పెన్షన్ మంజూరి చేయించిన ఘనత డి.ఎస్.నఖారా కి దక్కుతుంది. ఈ సందర్భ%శీ%గా అతనికి విశ్రాంత ఉద్యోగులు అందరూ వారి సేవలను గుర్తుచేసుకుని పెన్షన్ ర్స్ డే గా జరుపుకొని వారి సేవలను కొనియాడారు. ఇందులో భాగం గా సీనియర్ విశ్రాంత ఉద్యోగులు 18 మంది ని దుస్సాలువలతో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమ నిర్వహణ గురించి విశ్రాంత ఉద్యోగులు సంఘం అధ్యక్షులు భూషణ్ రావు మాట్లాడుతూ నకారా చిత్రానికి పూలమాలతో సత్కరించి సంఘం చేస్తున్న విశిష్ట సేవలు కంటి ఆపరేషన్స్ , అర్తో సేవలు, అన్నదానం, లైఫ్ సర్టిఫికెట్ కాంప్స్, పేదలకు ఆర్థిక సహాయం, మరియు యితర కార్యక్రమాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో వెంకన్న,సెక్రటరీ, హనుమ%శీ%త్ రావు, తిప్పన సిద్దులు, లయన్ డాక్టర్ గోళ్ల భూపతి రావు, రాష్ట్ర భాద్యులు శరత్, డా. విజయా రావు, జిల్లా అధ్యక్షులు జాన్ వెస్లి, అనందకుమార్ , ప్రసాద్, విష్ణు రావు, ఏ. టి.ఓ.మాణిక్య కుమారి, తులసీదాస్, ప్రజా నాయకులు వెంకట రెడ్డి, ఐ. రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## త్యాగమూర్తి మాత రమాబాయి మహిళలకు ఆదర్శమూర్తి

### మహిళా ప్రాంగణం అధికారి వేల్పుల విజేత

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 7 :

మాత రమాబాయి అంబేద్కర్ మహిళలకు ఆదర్శమూర్తి అని మహిళ ప్రాంగణపు అధికారి వేల్పుల విజేత కొనియాడారు. శుక్రవారం వీరనారీమణుల ఆశయ సాధన సమితి కార్యాలయ ఆవరణలో మాత రమాబాయి జయంతి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. వీరనారి మణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలోహూమాత రమాబాయి జయంతిని పురస్కరించుకొని , ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి , నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రమాబాయి సేవలను కొనియాడారు. మాత రమాబాయి తో పాటు ఇతర వీర నారి మణులహూచిత్రపటాలకు కూడాహూపూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విజేత మాట్లాడుతూ తన భర్త డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగాహూహూమారే ప్రక్రియలో నిరంతరం ప్రోత్సాహం అందించిన రమాబాయి ధన్యజీవురాలని పేర్కొన్నారు. తన జీవితంలో అత్యధిక సంతానాన్ని కోల్పోయిన , నిరంతరం పేదరికం అనుభవిస్తూ కూడా తన భర్త అంబేద్కర్ ఉన్నతికి అనుక్షణం పాటుపడిన రమాబాయి జీవితం నుండి మనం ఎంతో పూర్తి పొందాల్సిన అవసరం ఉందన్నారు. వీరనారీమణుల ఆశయ సాధనహూమితి జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రిటైర్డ్ సీఐ



పొల్లూరుహూనాగయ్య , తెలంగాణ ఉద్యమకారుడు పాలకుర్తి కృష్ణ , వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , లీగల్ అడ్వైజర్ షేక్. నజీమా , జిల్లా ఉపాధ్యక్షురాలు త్రివేణి , కార్యదర్శి స్పందన , సహాయ కార్యదర్శి కృష్ణవేణి నాయకులు విజయ ,ఝాన్సీ ,నాగమణి ,నాగేంద్ర, సంధ్య ,సుభద్ర ,భవాని, కవిత , సుశీల, లక్ష్మి ,లలిత ,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు రవీంద్ర నాయక్ ,అఖిల్, రామ్మూర్తి, నాగేశ్వరావు ,సంజీవరావు, జగదీష్ , గాయకుడుహూఫక్రుద్దీన్ , రావుల వెంకట్ , ప్రకాష్ , వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయ ముసుగులో పైసా వసూల్

### చెప్పేవి శ్రీరంగ నీతులు చేసేవి సంసార పనులు అన్నట్లుగా సాగుతున్న దారుణాలు...

### కరకగూడెం మండలంలో కొంతమంది పాత్రికేయ ముసుగులో చేస్తున్న కొన్ని పనులు

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

మండల కేంద్రము బెట్టింగులకు అడ్డాగా మార్చిన పాత్రికేయులు...
నేను రిపోర్టర్ అని కరకగూడెం నడి సెంటర్లో అక్రమంగా మద్యం దుకాణాలు..
అక్రమాలు చేయాలంటే పాత్రికేయుడిగా ఉండాలి అనే ఆలోచన విధానాన్ని తెలియజేస్తున్న పాత్రికేయ వ్యక్తులు..

1. ప్రతీ రేషన్ షాపు లలో నెలకు కనీసం 2000/-
2. ఇసుక రవాణాకు తనకంటూ వచ్చిన మొత్తంలో తనకంటూ ఒక ప్రత్యేక వాటా రావాలని తోటి పాత్రికేయులతో వాటా పంపకాలలో నేను పెద్ద పెపర్ రిపోర్టు అని వాదన ...
3. అంగన్వాడీ కేంద్రాలు నూనె ,గుడ్లు మరియు ఇతర నిత్యావసర వస్తువుల వసూళ్లు...
4. పేపర్ చదవాలి అని ఇంటికి వార్త పేపర్ వేపించుకుంటున్న క్రమంలో ఒక్క ఇంటికి నెలకు కనీసం 4 సార్లు ఎగ్గొట్టడం...%ఖ+% ల చొప్పున వార్త పేపర్ అమ్మకం !!?? ( నెలకు ఒక్క ఇంటికి 4 సార్లు పేపర్ వేయకుండా ... 30 ఇండ్లకు పేపర్ వేయకుంటే )
5. స్కూల్ లో టీచర్ల పై కన్నేసి ఒక్కరోజు స్కూల్ కి ఆలస్యంగా వెళ్లిన వారి దగ్గర డబ్బు వసూల్...

చెప్పడానికి ఆధారాలు లేనివి చాలా ఉన్నాయి విషయం తెలిసి మాకు విన్నవించుకున్న పాత్రికేయ ముసుగులో చేస్తున్న కొన్ని అక్రమ వసూళ్లు"

మీ శ్రేయోభిలాషి..
అనిల్ కుమార్, 83744 33881
గణేష్, 7036642728.

## ముందస్తు జాగ్రత్తల ద్వారా అగ్ని ప్రమాదాలను నివారించవచ్చు: సీపీ సుధీర్ బాబు ఐపీఎస్

నీలగిరి వార్త

ఇటీవల తరచుగా అగ్ని ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలో విపత్తు నిర్వహణ కొరకు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు మరియు నష్ట నివారణ కొరకు తీసుకోవాల్సిన అత్యవసర చర్యల గురించి అవగాహనా కల్పించారు. అందులో భాగంగా కమిషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపిఎస్ గారు రాచకొండ కార్యాలయంలో రాచకొండ డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసిపిలు మరియు కమిషనరేట్ పరిధిలోని అందరు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విపత్తు నిర్వహణ చర్యల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ పెట్రోలియం సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ విపత్తు నిర్వహణ బృంద ప్రతినిధులు తాము పాటించే విపత్తు నిర్వహణ విధానాల గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ గారు మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాలు అనేవి ఆకస్మాత్తుగా సంభవించేవని, సరైన అవగాహన లేకపోవడం వల్ల ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా జరిగే ప్రాణనష్టం మరియు ఆస్తినష్టం అత్యధికంగా ఉంటుందని పేర్కొన్నారు. కర్మాగారాల్లో, పారిశ్రామిక వాడల్లో అకస్మాత్తుగా జరిగే అగ్నిప్రమాదాలను అదుపు చేయడంలో సరైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల మరియు విపత్తు నిర్వహణ బృందాలకు సత్వరమే సమాచారం అందించకపోవడం వల్ల నష్టం మరింతగా పెరుగుతోందని తెలిపారు. పారిశ్రామిక వాడల్లో జరిగే బాయిలర్ పేలుళ్ల వల్ల సమీప కర్మాగారాలకు మంటలు అంటుకోవటంతో ప్రాణనష్టం, ఆస్తినష్టం అధికంగా జరుగుతోందని అన్నారు. పెట్రోలియం కర్మాగారాల్లో జరిగే ప్రమాదాలు మరియు పెట్రోలియం ఉత్పత్తులను ట్యాంకర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు సరఫరా చేసే సమయంలో జరిగే రోడ్ల ప్రమాదాలలో సంభవించే అకస్మాత్తు భారీ అగ్నిప్రమాదాల వల్ల సామాన్య ప్రజల వాహనాలు మంటల్లో చిక్కుకోవడంతో పాటు భారీస్థాయిలో ట్రాఫిక్ జామ్ వంటి పరిస్థితులు కూడా ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.

సంఘటనా స్థలానికి వీలైనంత తక్కువ సమయంలో చేరుకోవడం ద్వారా ప్రమాద తీవ్రతను తగ్గించవచ్చని కాబట్టి అధికారుల స్పందన వేగంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో అత్యవసర విపత్తు నిర్వహణలో పాల్గొనే



సిబ్బంది తగిన జాగ్రత్తలు మరియు శిక్షణ తీసుకోకపోవడం వల్ల వారు కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉందని కాబట్టి వారు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. విపత్తు నిర్వహణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అందరూ అవగాహన పెంచుకోవాలని, అధికారులు తమ సిబ్బందికి ఎప్పటికప్పుడు అంతర్గత శిక్షణ కార్యక్రమాల ద్వారా శిక్షణ ఇవ్వాలని సూచించారు. పెట్రోలింగ్ వాహనాల్లో విపత్తు నిర్వహణ కిట్లను అందుబాటులో ఉంచాలని, విపత్తు నిర్వహణ మరియు అగ్ని మాపక సేవల శాఖ ద్వారా రాచకొండ పరిధిలో నివాస గృహాలు, పరిశ్రమలు, పాఠశాలలు, గోదాములు, షాపింగ్ కాంప్లెక్స్ లు మరియు ఇతర ప్రదేశాల్లో అకస్మాత్తుగా సంభవించే అగ్ని ప్రమాదాలను నివారించడానికి అవగాహన కార్యక్రమాలు రూపొందించాలని అధికారులకు సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి విపత్తు నిర్వహణ ప్రమాణాల ప్రకారం జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎటువంటి అగ్ని ప్రమాదం జరిగినా తక్షణమే 101 టోల్ ఫ్రీ నంబర్ ను సంప్రదించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డీసీపీ మల్కాజ్గిరి పద్మజ ఐపిఎస్, డిసిపి యాదాద్రి రాజేష్ చంద్ర ఐపిఎస్, డిసిపి ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, డిసిపి ఎస్ఓటి 1 రమణారెడ్డి, ఎస్బి డిసిపి నరసింహారెడ్డి, డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాస్, డిసిపి అడ్మిన్ ఇందిర, అదనపు డీసీపీ అడ్మిన్ శివకుమార్, ఏసిపి ఐటి సెల్ నరేందర్ గౌడ్, ఏసిపి సి.సి.ఆర్.బి రమేష్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇంకో వారం రోజుల్లో ఎన్నికల షెడ్యూల్

### స్థానిక ఎన్నికలకు సమాయత్తం..

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

వేగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు
ఇప్పటికే పోలింగ్ కేంద్రాలు, బూత్ లు,బ్యాలెట్ బాక్స్ లు సిద్ధం కాగా, తాజాగా ఎన్నికల నిర్వహణ పై మాస్టర్ ట్రైనర్లుకు శిక్షణ ప్రారంభం అయ్యింది. మరోవైపు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బందిని నియమించడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం ,జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీచేసింది. పోలింగ్ సిబ్బందిని ఎంపిక చేయండి.గ్రామ పంచాయితీలు,ఎంపీటీసీ,జడ్పీటిసి ఎన్నికల నిర్వహణ కోసం రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఇతర సిబ్బందిని ఎంపిక చేయాలని ఎన్నికల సంఘం బుధవారం కలెక్టర్లను ఆదేశించింది. సిబ్బంది సంఖ్యను ప్రామాణికంగా తీసుకొని ఒకటి లేదా రెండు దఫాల్లో ఎన్నికల నిర్వహణకు అవకాశం ఉందని తెలిపింది. 11 వ తేదీన కలెక్టర్లతో సమావేశం..ఎన్నికల నిర్వహణ పై రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ నెల 11న అన్ని జిల్లాల కలెక్టర్లుతో సమావేశం నిర్వహించనుంది. అప్పటి లోగా ఎన్నికల షెడ్యూల్ రిలీజ్ చేసే పనిలో అధికారులు....

## శ్రీవారికి స్వర్ణ యజ్ఞోపవీతం బహుకరించిన ప్రముఖ న్యాయవాది శ్రీనివాస్

నీలగిరి వార్త

ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి కి స్వర్ణ యజ్ఞోపవీతం బహుకరణ. మల్కాజ్ గిరి గౌతం నగర్ కి చెంది న్యాయవాది రేఖ శ్రీనివాస్ ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారికి స్వర్ణ యజ్ఞోపవీతాన్ని శుక్రవారం సమర్పించినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి తెలిపారు. శుక్రవారం అభిషేకం, అర్చన చేసి స్వామి వారికి యజ్ఞోపవీతాన్ని ఆలయ ప్రధానార్చకులు ముడుంబై వేంకట రమణా చార్యులు అలంకరించారు. బంగారు యజ్ఞోపవీతం 49 గ్రాముల 940 మిల్లి గ్రాముల బరువు ఉన్నదని, వారి కుటుంబానికి స్వామివారి కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆలయ కార్యనిర్వహణ అధికారి అన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు, ఆలయ జూనియర్ అసిస్టెంట్ సంద్ర సుధాకర్, భక్తులు జోగేశ్వర్ కుమార్, సంజయ్ గుప్తా, కామేశ్వర రావు, రాజ్యలక్ష్మి, దేవి, లావణ్య సుధాకర్, జయశ్రీ సుధారాణి, రేఖ, భాను తదితర భక్తులు పాల్గొన్నారు.